# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

మంగళవారము , సెప్టెంబర్ 23, 2003
11వ శా. స. XI స. వాల్యూం -- I నంబరు -- 2
శక సంవత్సరము - 1925, ఆశ్వీజము - 1

**TUESDAY, THE 23rd SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- I No. - 2**
**1 - Asvin , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదకొండవ సమావేశము : రెండవ రోజు )
## మంగళవారము, సెప్టెంబరు 23, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సభా సమక్షములో పెట్టిన పత్రము

5. ప్రకటన

ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి

6. ముఖ్యమంత్రిగారి ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదల గురించి తేదీ 20-9-02న కర్ణాటక ముఖ్యమంత్రి గారితో జరిగిన చర్చ గురించి

7. లఘుచర్చ

రాజకీయాలలో నేరమయ చరిత్ర (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

( కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు నిలబడి ఈ దిగువ పేర్కొన్న నినాదాలు కలిగిన పలు ప్లకార్డులను చూపారు. )

'' తెలుగుదేశం కార్యకర్తలకు ఉచితం.'', '' భూకబ్జాదారులకు 50 శాతం తగ్గింపు .''

'' మాఫియా అండర్ వరల్డ్ గుండాలకు ప్రత్యేక రాయితీ '',

'' పచ్చ చొక్కాల ఎమ్.ఎల్.ఏ లకు ప్రత్యేక తగ్గింపు .''

''గమనిక : పంపిణీదారులు కావలయును. అర్హత తెలుగు దేశం సభ్యులై ఉండాలి.

స్టాంపులు దొరుకు స్థలం . సి. కృష్ణ యాదవ్, ఎమ్.ఎల్.ఏ

శ్రీ నారా చంద్రబాబు నాయుడి సౌజన్యంతో " .

( బి.జె.పి మరియు సి.పి.ఎమ్. పార్టీలకు చెందిన గౌ. సభ్యులంతా నిలబడి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు. )

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy & Others regarding criminalization of politics and various scams that took place in the present regime with specific reference to the Stamp Papers Scam has been disallowed

The adjournment motion given notice of by Sri Asaduddin Owaisi & Others regarding criminalization of politics that has led to stamp papers scam of Rs.32000 crores, thereby causing loss to the state exchequer has been disallowed.

The adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah & Others regarding various scams like fake currency, fake stamp papers etc., leading to agitation among the general public has been disallowed.

There is another adjournment motion given notice of by Dr. K. Hari Babu & Others regarding increasing I.S.I. & Al-Quaida activities in Hyderabad as a centre has also been disallowed.

డా. కె. హరిబాబు(విశాఖపట్నం) :- అధ్యక్షా, హైదరాబాద్ కేంద్రంగా తీవ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి ....

మేడం స్పీకర్ : దయచేసి నేను చెప్పేది వినండి. దయచేసి కూర్చోండి. క్వశ్చన్ అవర్ అయిన తర్వాత C.M. wanted to give a statement.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి (కమలాపురం): స్టేట్ మెంట్ మీదనా ?

మేడం స్పీకర్ : మీరు మాట్లాడవలసింది, మీరు చెప్పేది తర్వాత చెబుదురు గాని. స్టేట్మెంట్ పైన కాదు. షార్ట్ డిస్కషన్ పైన.

DR. M.V. MYSOORA REDDY: In short discussion, only one matter can be raised for a discussion in a notice. స్టేట్మెంట్ పైన అయితే మేటర్ ఉండాలి. మీరు చెప్పే దానిలో రెండు విషయాలున్నాయి. ఒకటి స్కాం . రెండవది క్రిమినలైజేషన్. దాని అర్థం Dishonest of the scam. స్కామ్ వేరు క్రైం వేరు. డిస్కషన్ దేని మీద? అందుకు ఎంత సమయం ఇస్తారు ? .

మేడం స్పీకర్ : రెండు రోజులు డిస్కస్ చేస్తారా? మీరు కూర్చోండి. రూల్స్ ప్రకారం అన్నీ కరెక్టుగా ఫాలో అయ్యేట్లయితే చాలా సంతోషం .

శ్రీ వై. రామ కృష్ణుడు : అధ్యక్షా, what has been raised by Mysoora Reddy Garu is absolutely correct. నిన్న బి.ఎ.సి. లో ఈ విషయమై మాట్లాడటం జరిగింది. ఏ విధంగా చేయాలన్న దాని మీద డిస్కషన్ వస్తే క్యాటగారికల్గా మేము చెప్పాము. అందువల్ల అడ్జర్న్మెంట్ మోషన్ కానీ ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ మీద,ఒకసారి డిస్కషన్ చేయడానికి ఛాన్స్

ఉంది.  ఒకే విషయం అయినట్లయితే దానిని ఇస్తారు.  జనరల్‌గాను, 4 లేక 5 ఇష్యూలు అంటే it is not at all correct . మైసూరా రెడ్డి గారు చెప్పింది కరెక్ట్ కాదు. అయిప్పటికీ నోటీసు ఏ విధంగా ఇవ్వాలి అన్నది తెలియదు. అలా తెలియని నోటీసులు వస్తే మనం ఏమీ చేయలేము.  అయినప్పటికీ ఎలవ్ చేశారు కాబట్టి we are ready to give them.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి ః నోటీస్ ఈ రోజు వచ్చింది. పేపర్లలో నేను నిన్న కూడా చూశాను.  బి.ఎ.సి.లో డిసైడ్ చేసిన తర్వాత ..

మేడమ్ స్పీకర్ ః మీరు కూర్చోండి. I will allow you to discuss. మీరు ప్రత్యేకంగా మాట్లాడాలి అనుకుంటే I will take the opinion of all the Floor Leaders. రాజశేఖర్ రెడ్డి గారూ చెప్పండి. రెండూ కలిపి మాట్లాడతారో, డిస్కస్ చేస్తారో చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల): షార్టు డిస్‌కషన్ అని ఏదో లిమిట్ చేస్తారన్న అనుమానాలు మాకున్నాయి. షార్టు డిస్‌కషన్ కాకుండా లాంగ్ డిస్‌కషన్ ఇస్తే బాగుంటుంది.  చాలా చాలా విషయాలు చర్చకు రావలసి ఉంది కాబట్టి this cannot be short discussion. అడ్జర్నుమెంట్ మోషనుకు ఫాలో అప్ చేయాలి. ఇక్కడ సమస్య ఏమిటంటే స్ట్రెయిట్‌గా అడ్మిట్ చేస్తే క్వశ్చనవరు పక్కన పెట్టి తీసుకోవాలి. అలా కాకుండా క్వశ్చనవరు తర్వాత తీసుకున్నారు. ఎంత మటుకు సమయం అవసరం అయితే అంతవరకూ తీసుకోవలసిన అవసరం ఉంది. But let it not to be short discussion.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్ రెడ్డి గారూ మనం షార్ట్ డిస్కషన్ అన్నా చాలా సందర్భాలలో ఒకటి రెండు రోజులు డిస్కషన్ చేసిన సందర్భాలు ఉన్నాయి.

డా. కె. హరిబాబు ః నిన్న ఈ విషయం మీద నేను మా అభిప్రాయం చెప్పడం జరిగింది.  రాజకీయాలలో నేర చరిత అన్నది ఒక విషయం .  కుంభకోణం అన్నది ఆర్థిక పరమైన అంశాలలో జరిగే అవినీతి.  మరొక విషయం . రెండు అంశాలున్నాయి. ఈ రెండింటినీ వేర్వేరుగా చర్చకు తీసుకోవాలి. నిన్ననే నేను చెప్పాను ఈ స్కామ్ అన్నది, నేరచరిత అన్నది రెండూ వేరు వేరు విషయాలు. కాబట్టి వాటిని వేరు వేరుగా చర్చించినట్లయితే సభలో అర్థవంతమైన చర్చ జరుగుతుందని నా అభిప్రాయం .

SRI ASADUDDIN OWAISI(Charminar): Madam Speaker, in today's agenda, there is a report on the decisions taken at the Business Advisory Committee. But there is no mention about the discussion about criminalization of politics or scams, which has been requested by the opposition parties. I would like to reiterate what I have said in the Business Advisory Committee. After the question hour, let there be a discussion on criminalization of politics and scams.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, బి.ఎ.సి.లో తమరి ముందే ఈ నిర్ణయం జరిగింది.  ఆ నిర్ణయం ప్రకారం అక్కడ ఉన్నటువంటి మంత్రులు, ముఖ్యమంత్రి గారు చేయమని చెప్పారు.  మేము అనేది ఏమంటే , దీనిని ఒక విషయంగా కాకుండా రెండు అంశాలుగా చేసి డిస్కషన్ చేయాలి.  ఆంధ్ర దేశం ప్రజలంతా చూస్తున్నది నిజం . డిస్కషన్ వచ్చినపుడు నోట్ ఇస్తాం అన్నారు. మేము క్యాటగారికల్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.  నేను సూచించేదేమంటే ఈ డిస్కషన్ అరగంటలోనో, గంటలోనో పూర్తి చేయలేము.  పూర్తి వివరాలతో మొత్తం విషయాలను చర్చించ వలసిన అవసరం ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నిన్న బి.ఎ.సి లో చాలా క్యాటగారికల్‌గా అందరం అగ్రీ అయ్యాము. క్వశ్చనవర్ తర్వాత డిస్కషన్ చేయడానికి అభ్యంతరం లేదని అన్నాము. అయినప్పటికీ దాని మీద డిస్కషన్ అన్నాము. ఒకసారి క్వశ్చన్ అవర్ తర్వాత పెట్టుకోవాలని పెట్టుకున్నాము. తర్వాత నుంచి ఆ విధంగా పెట్టుకున్న తర్వాత తిరిగి ఇక్కడ అడ్జర్నమెంట్ మోషన్ అవసరం లేదు. అది కూడా నోట్ మీద ఇవ్వడం సందర్భం కాదు. ఆ విధంగా ఇవ్వడం రూల్స్‌కు వ్యతిరేకం అవుతుంది. అయినా స్పీకర్ గారు ఎలవ్ చేశారు. తర్వాత we are prepared to discuss whatever they want to discuss. We will also participate in the discussion. So far as the statement to the notice is concerned, we have categorically said in the B.A.C., that it is not possible to give note on the general questions.
ఉ.8.40

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, కౌల్ అండ్ షెక్దర్ పేజీ 774, బిఎసి మెన్షన్ చేశారు కాబట్టి చెబుతున్నాను. Kaul & Shakdhar, page 774 -- " The need to have a committee of the House entrusted with the task of allocating time to various Government legislative and other business was greatly felt by Speaker Mavalankar in his letter dated 28-03-1951 to the Leader of the House. He observed that in the absence of any procedure regarding allocation of time in respect of various items of business excepting financial matters, the Speaker was always placed in a delicate position in regard to curtailment of debate and, in particular, in accepting closure motion, if moved. He did not approve of the British procedure of allocation of time motion as it might prove to be cumbersome and much time might be spent over the motion itself. The Speaker said that he would prefer to entrust the duties connected with allocation of time to a steering committee of the House. The Leader of the House agreed to the suggestion, and rules were accordingly framed to set up the committee. " మరీ ఇట్లా వుంటే, మీరు మా హక్కులను హరించే పద్ధతిలో బిఎసిలో మీరు నిర్ణయం తీసుకుంటే ఎట్లా మేడమ్, సమయం ఎలాట్ చేశారు అంటే సరే, కొశ్చన్ అవర్, షార్టునోటీస్, 304, కాల్ అటెన్షన్, అఫ్రూవల్ ప్రొసీజర్ వుంది, మీరు షార్టు డిస్కషన్ ఎలా చేయాలనుకున్నప్పుడు దానికి టైము యాలకేట్ చేసేదానికి బిఎసిని పిలవవచ్చు, అట్లా లేకుండా ముందే ఎజెండా ప్రిపేర్ చేసి మా హక్కులను హరించుకుంటే ఎట్లా?

మేడమ్ స్పీకర్: ఏమి ప్రిపేర్ చేశారు అంటారు.

డా.ఎం .వి. మైసూరారెడ్డి:అధ్యక్షా, మీరు ,ముందే బిఎసిలో నిర్ణయం తీసుకున్నాము అని మంత్రిగారు చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్: బిఎసిలో నిర్ణయాలే ఎజెండాలో వస్తున్నాయి

డా.ఎం .వి.మైసూరారెడ్డి:అధ్యక్షా, శాసన సభ 8 రోజులు వుంది. చాలా ఇష్యూస్ ఉన్నాయి, కాబట్టి టైము యాలకేట్ చేయడం కోసం బిఎసిలో డిస్కస్ చేసుకోవచ్చు.

మేడమ్ స్పీకర్: బిఎసిలో చాలా డిస్కస్ చేస్తాము అండీ మైసూరారెడ్డిగారు నేను చెబుతున్నాను వినండి.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, బిల్లు వచ్చింది సమయం చాలాడంలేదు, సాయంత్రం కూర్చోవాలని బిఎసిలో నిర్ణయం చేశారు అంటే అర్థంవుంది. ఎజెండాను కూడా బిఎసి నిర్ణయం చేస్తే ఎట్లా ?సభ్యుల హక్కులను హరించినట్లు వుంది. మీ విజ్ఞతకు వదిలివేస్తున్నాను, నేను ఏమి చెప్పడం లేదు. I quoted the rule.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, దుస్సాంప్రదాయం మేము పాటించడం లేదు. రెండు, మైసూరారెడ్డిగారు చెప్పింది హండ్రెడ్ పర్సంట్ కరెక్టు, మూడు, ఇటువంటి పరిస్థితులు మాకు రోజు వస్తున్నాయి. నిన్న కూడా రైజ్ చేశాము. అక్కడ బిఎసిలో

ఒకటి మాట్లాడుతారు, హౌస్‌లోకి వచ్చి మాకు బిఏసితో సంబంధంలేదు అంటారు. కాంగ్రెస్‌పార్టీలో రెండు గ్రూపులు, వాళ్లు బిఏసిలోకి రావాలి, లేకపోతే ఒక గ్రూపులో వాళ్లు వచ్చి రెండో గ్రూపులో వాళ్లు ఒప్పుకుంటారు, మాకు చెబితే దాని ప్రకారంగా మేము రియాక్టు అవుతాము.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, బిఏసికి నన్ను పిలవమనడంలేదు. సభ్యుల హక్కులను హరిస్తున్నది. రాజకీయ పార్టీలు విధానాలు నిర్దేశిస్తాయి కాని శాసన సభలో సాంప్రదాయాలు గురించి మాట్లాడితే, 2 గ్రూపులు ఉన్నాయని మంత్రిగారు చెప్పడం చాలా చోద్యంగా వుంది. శాసన సభ్యులకు హక్కులు ఉన్నాయి, ఆ సభ్యుల హక్కులను కాపాడాలని నేను అడుగుతున్నాను. అందుకని బిఏసికి నన్ను పిలవమనడం లేదు. మాకు రెండు గ్రూపులు ఉన్నాయి అనలేదు.

మేడమ్ స్పీకర్: మైసూరారెడ్డిగారు ఆల్ పార్టీ మెంబర్సు బిఏసిలో వుంటారు, బయట వాళ్లు కాదు కదా? అక్కడ మనం డిస్కస్ చేసుకొని అటువంటి నిర్ణయాలను మనం హౌస్‌లో పెట్టడం జరుగుతోంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మన బిఏసి సాంప్రదాయం ఏమంటే ప్రతి పార్టీ నుంచి వాళ్ల పార్టీ తరుపున కొంతమంది వచ్చి డిసిషన్ తీసుకుంటే – that is binding on the respective legislature parties. అంతే కాని ఇండివిడ్యువల్ మెంబర్సుకు హక్కులు ఉన్నాయి. నేను కాదనడంలేదు. మా గౌరవ సభ్యులు చెబుతున్నారు రెండు గ్రూపులు కాదు మూడు గ్రూపులు ఉన్నాయని, మూడు గ్రూపులు కాదు నాలుగు గ్రూపులు ఉన్నాయి అని, ఎన్ని వుంటే మాకేం, the House is no way concerned. కాని బిఏసిలో రాజశేఖర్‌రెడ్డిగారు వుంటే మైసూరారెడ్డిగారురావాలి, హౌస్‌లోకి వచ్చి ఈ కార్యక్రమం చేయడం అనేది మంచి పద్ధతి కాదు. మీ పార్టీలో విబేధాలు వుండవచ్చు, ఆ విబేధాలు అన్ని ఇంకో విధంగా చెప్పుకోండి, కాని బిఏసిలో విబేధాలు తీసుకురావడం మంచిది కాదు.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, బిఏసిలో తీసుకున్న నిర్ణయాన్ని నేను విబేధించడం లేదు. బిఏసిలో తీసుకున్న నిర్ణయం అన్నారు. నోటీస్ ఇచ్చారు, షార్టు డిస్కషన్ ఎలా చేశారు, కాని మీ దృష్టికి తీసుకొని వచ్చేది ఇటువంటి సాంప్రదాయాలు జరకుండా వుంటే మంచిది. బిఏసిలో ఎజండా నిర్ణయం చేసేది చాలా తప్పుడు సాంప్రదాయం అని మీ దృష్టికి తీసుకొచ్చాను. మీరు రూలింగ్ ఇవ్వాలి. మాకు విబేధాలు లేవు, మాకు విబేధాలు ఉన్నాయి అని మంత్రిగారు సృష్టించాల్సిన అవసరం లేదు. మీ పార్టీ అతలాకుతలం అవుతుంది, అతలాకుతల కుంభకోణాలను మీరు చూసుకోండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఎట్లాగు డిస్కస్ చేయబోతున్నాము, ఎవరు ఎవిధంగా ఇన్‌వాల్వు అయినారో డిస్కస్ చేయబోతున్నాము. కాని నాయొక్క సూచన మైసూరారెడ్డిగారికి, స్పీకర్‌గారికి చెప్పేబదులు అపోజిషన్ లీడర్‌గారికి చెబితే బాగుంటుంది, సాంప్రదాయం ఏమిటో? సత్సంప్రదాయం ఏదో?

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇప్పుడు సభలో హక్కుల గురించి మాట్లాడితే దానికి జవాబు ఇవ్వవలసింది మీరు, మంత్రిగారు మాటిమాటికి మా గ్రూపులు అని చెప్పి మాట్లాడడం ఆయన హుందాతనానికే బాగాలేదు. మాకు గ్రూపులు ఉన్నాయి, వాళ్లకు గ్రూపులు ఉన్నాయి, ఎవరికి తెలియదు అధ్యక్షా, ప్రతిచోట కత్తులతో కొట్లాడుకుంటున్నారు, కత్తులు పెట్టుకొని కొట్లాడుకున్నారు, మీరు ఎందుకు మాట్లాడుతున్నారు? ఇది మటుకు అన్యాయం,, సబ్జెక్టులోకి పోవద్దు అంటునే ఏదో విధంగా హౌస్ సమయాన్ని వృధా చేసే కార్యక్రమాన్ని మంత్రిగారు చేస్తున్నారు. బీయింగ్ లెజిస్లేటివ్ ఎఫైర్సు మినిస్టర్ ఇటువంటి కార్యక్రమం చేయకూడదు అడ్మానిష్ చేయండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఐ స్ట్రాంగ్‌లీ అబ్జెక్టు , మేము బిఏసి నిర్ణయానికి మీరు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉన్నాను.పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశారు, కాంగ్రేస్ పార్టీ తరపున మైసూరారెడ్డిగారు రైజ్ చేశారు. అందుచేత ఏదైనా పనిష్మెంట్ ఇవ్వాలంటే వాళ్లకి ఇవ్వాలి తప్పా మాకు కాదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వృత్తి విద్యా కోర్సుల ప్రమాణాలను మెరుగు పరచడం

ప్రశ్న నెం . 1(7981)

సర్వశ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), ఎన్. స్వామి దాస్ (తిరువూరు)– గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అంతర్జాతీయ విద్యతో సమానంగా వృత్తి వద్యా కోర్సుల ప్రమాణాలను మెరుగుపర్చడానికి నాలుగు విదేశాలకు చెందిన సాంకేతిక సంస్థల సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విషయం వాస్తవమేనా,
ఆ) అయితే, సహాయాన్ని తీసుకోబోతున్నట్టి నాలుగు విదేశాల పేర్లేమిటి,
ఇ) ప్రస్తుతం ఈ విషయం ఏదశలో ఉన్నది?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎస్.ఎం .డి. ఫరూక్):**

అ) అవునండీ, మూడు దేశాల సహాయాన్ని తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సుల ప్రమాణాలను మెరుగు పర్చాలనే ప్రతిపాదనలు ఉన్నాయి,.
ఆ) ఆస్ట్రేలియా , జర్మనీ, యు.కె.,
ఇ) మార్కెట్ అవసరాల ఆధారంగా రాష్ట్రంలో వృత్తి విద్యను మెరుగుపర్చేందుకు కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతున్నది.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ:అధ్యక్షా, భారతీయ జీవన విధానంలో వృత్తి విద్యలకు చాలా స్థానాలు ఉన్నాయి. ఇండస్ట్రీలైజేషన్ వచ్చిన తరువాత వృత్తులు బాగా దెబ్బతిన్నాయి, మనందరకు తె లుసు. అటువంటి సందర్భంలో ఎన్.టి. రామారావుగారి టైములో వృత్తి విద్యను ప్రవేశపెడుతే దానివల్ల అన్ఎంప్లాయిమెంటు తగ్గుతుంది,ఎంప్లాయిమెంటు జనరేషన్ కల్గుతుంది అనే ఉద్దేశ్యంతో ఇది పెట్టడం జరిగింది. మన మంత్రిగారు ఆస్ట్రేలియా, జర్మనీ, యు.కె. వెళ్లాము అన్నారు. వెళ్లిన తరువాత ఛేంజింగ్ సర్కమస్టెన్సులో ఇంటర్‌నేషనల్లో అనేక మార్పులవల్ల గ్లోబల్ విలేజి అవడంవల్ల కాలం చెల్లిన టెక్నాలజి కాకుండా న్యూటెక్నాలజీ మనం ఇచ్చి వాళ్లకు అది పనికి వచ్చే విధంగా చేయడానికి తగినటువంటి చర్యలు తీసుకున్నందుకు చాలా సంతోషంగా వుంది. అయితే యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాము అన్నారు, ఈ యాక్షన్ ప్లాన్ ఎప్పుడు మీరు తయారు చేస్తున్నారు? చర్యలు తీసుకున్నారు కాబట్టి ప్యారామౌంట్ ఇంపార్టెన్సు క్రింద తీసుకుని మీరు ఇది ఒక ముఖ్యమైనదిగా పరిగణించి ఈ యొక్క విధానాన్ని ఎప్పటిలోగా మీరు ఈ కంట్రీస్‌తో మాట్లాడి ఎప్పుడు ప్రవేశపెడతారు? మీరు అత్యధిక ప్రాధాన్యత కల్గే విధంగా మీరు గుర్తిస్తున్నారు?

ఉ.8.50

డా. జి. ఉమ(తెనాలి): అధ్యక్షా, మార్కెట్ అవసరాల ఆధారంగా ఏయే వృత్తివిద్యా కోర్సులకు శిక్షణ ఇవ్వటం జరుగుతోంది? సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించటానికి, కావలసిన టెక్నాలజీని సమకూర్చటానికి భారతదేశంనుండేకాక ఇతర దేశాలనుండి కూడా మనకు సహాయం అందచేయబడతుందా? ముఖ్యంగా ఈ వృత్తి విద్యా కోర్సులలో శిక్షణపొందినవారిని విదేశాలకు పంపించి అక్కడ మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం కల్పించబడుతోందా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, ఆస్ట్రేలియా, జర్మనీ, యు.కె.లనుండి అన్ని ఐడియాస్ తీసుకుంటున్నామని హయ్యర్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారు అంటున్నారు. మన రాష్ట్రంలో టెక్నికల్ కోర్సెస్ ఉన్న కాలేజ్‌లు 58 ఉన్నాయి. వాటిల్లో దాదాపు 17 ప్రిన్సిపల్ పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. అవి ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? వాటిగురించి సలహాలు తీసుకోరా? పాలిటెక్నిక్ కళాశాలల్లో, వృత్తివిద్యా కళాశాలల్లో సీట్లను ప్రైవేటు కళాశాలల్లో పెంచినట్లుగా పెంచటంలేదు. నెల్లూరు జూనియర్ కాలేజ్‌లలో కోర్స్ ఇన్‌స్ట్రక్టర్స్ , ల్యాబ్ అసిస్టెంట్స్, లెక్చరర్స్‌ను పార్ట్‌టైమ్‌క్రింద తీసుకుంటున్నారు. వారికి సరిగా జీతాలు కూడా ఇవ్వటంలేదు. యు.కె.వారి, జర్మనీవారి సలహాలమేరకే వీరికి జీతాలు ఇవ్వటంలేదా? ఎప్పటిలోగా వీరికి జీతాలు ఇస్తారు?

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, మంత్రిగారిని ఒక్క విషయం స్పష్టం చేయమని కోరుతున్నాను. వృత్తి విద్యా కోర్సుల ప్రమాణాలు మెరుగుపరచటం కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సహకారం తీసుకోవటానికి ప్రయత్నం జరుగుతోందని అంటున్నారు. వృత్తివిద్యా కోర్సులు బోధించే పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌ను ఫుల్‌టైమ్ లెక్చరర్స్‌గా ట్రీట్ చేస్తున్నారు. వారు 216 రోజులనుండి రిలే నిరాహారదీక్షలు చేసిన విషయం జ్ఞాపకం ఉందా, లేదా? ఏవిధంగా వృత్తివిద్యా కోర్సులను మెరుగుపరుస్తారు?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్: గౌరవసభ్యులు అప్పల సూర్యనారాయణగారు అడిగినట్లు వృత్తివిద్యా కోర్సులలో స్టడీ మెటీరియల్, కరికులమ్, స్కిల్స్ అప్‌గ్రేడ్‌చేయటానికి ఆస్ట్రేలియా, జర్మని, యు.కె.ల స్టాండర్డ్స్‌ను తీసుకుని అటువంటి స్టాండర్డ్స్ ఇక్కడ కూడా ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో మనం ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేశాము. అది త్వరలోనే చేపట్టటం జరుగుతుంది. అదేవిధంగా గౌరవసభ్యులు పాలిటెక్నిక్ కాలేజెస్ విషయమై అడిగారు. పాలిటెక్నిక్‌లు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం. ఇంటర్మీడియెట్ కాలేజెస్‌లో ప్రిన్సిపల్ పోస్ట్‌ల ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఇంటర్మీడియెట్ కాలేజెస్‌లో ఏవైనా ఖాళీలు ఉంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. షార్ట్‌టర్మ్ కోర్సులు, లాంగ్‌టర్మ్ కోర్సులగురించి మాట్లాడారు. షార్ట్‌టర్మ్ కోర్సుల కోసం ప్రయత్నం చేస్తున్నాము. డాక్టర్ జి. ఉమగారు మాట్లాడుతూ ఏయే బ్రాంచెస్‌లో స్కిల్స్ అప్‌గ్రేడ్ చేయబోతున్నారని అడిగారు. అగ్రికల్చర్, పారామెడికల్, కన్‌స్ట్రక్షన్, ప్లంబింగ్, వైరింగ్ మొదలైన జాబ్ ఓరియెంటెడ్ కోర్సెస్‌ద్వారా స్కిల్స్ అప్‌గ్రేడ్ చేయాలనుకుంటున్నాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, యూరోపియన్ కంట్రీస్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించటం కోసం జాబ్ ఓరియెంటెడ్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతోంది. అయితే అక్కడ వెళ్లిన తరువాత లాంగ్వేజ్ ప్రాబ్లం వస్తుంది. ఆ ప్రాబ్లం సాల్వ్‌చేయటానికి ముందుగానే ఆయా దేశాల బాషలు నేర్పటానికి ప్రత్యేకమైన కోర్సులు ఏవైనా నిర్వహిస్తున్నారా?

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్: అధ్యక్షా, వారు చెప్పిన విషయం వాస్తవమే. వారికి లాంగ్వేజెస్ కూడా నేర్పిస్తున్నాము. జర్మనీ వెళ్లేట్లయితే జర్మన్ లాంగ్వేజ్‌లో, యు.కె. వెళ్లేట్లయితే ఇంగ్లీష్‌లో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతోంది.

## పామాయిల్ పంట సాగుకు ప్రోత్సాహం

ప్రశ్న నెం.2 (8068)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) - గౌరవనీయులైన చెక్కర, ఉద్యానవనశాఖామంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు తగ్గిపోయిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, రాష్ట్రంలో ఇప్పు ఆయిల్‌పామ్ మొక్కలను నాటడాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?
ఇ) రాష్ట్రంలో ఏఏ ప్రదేశాలలోని రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకాలేమిటి?
ఈ) ప్రభుత్వం అధిక దిగుబడి ఆయిల్‌పామ్ మొక్కల రకాలను సమకూరుస్తుందా? అయితే ఆ అధిక దిగుబడి రకాల వివరాలేమిటి? ఆశించే దిగుబడి ఎంత?

**చెక్కర, ఉద్యానవనశాఖామంత్రి (శ్రీ పి. నారాయణస్వామినాయుడు):**

అ) అవునండి. 2001-02 సంవత్సరంలో ముడి పామాయిల్ ధర తగ్గినందున, పామాయిల్ గెలల ధర టన్ను ఒక్కింటికి రూ.2,700 అయినందున ఆయిల్‌పామ్ సాగు కొంతమేరకు తగ్గిన మాట వాస్తవమే. ప్రస్తుతం ఆయిల్‌పామ్ రైతులకు లాభదాయకమైన ధర రూ.3,545 లభించినందువల్ల మన రాష్ట్రంయందు సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో 3,500 హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగుచేయబడుచున్నది.

ఆ) రాష్ట్రప్రభుత్వం రైతులు ఆయిల్‌పామ్ సాగుచేయుటకు, ఆయిల్‌పామ్ రైతులకు గిట్టుబాటుధర లభింపచేయుటకు అనేక చర్యలు తీసుకుంటున్నది. పామాయిల్ సాగుకు ఒక హెక్టార్‌కు రూ.21,000 రాయితీగా మొక్కలపైన మరియు సాగు నిమిత్తం ఇవ్వబడుచున్నది. బిందుసేద్యంపై 50% మరియు 30% రాయితీ ఇవ్వబడుచున్నది. ఆయిల్‌పామ్ తోటలలో కోకో, మిరియం మరియు వెనీలావంటి అంతర్‌పంటలను సాగుచేయు రైతులకు 50% రాయితీపై మొక్కలను సరఫరాచేయటం జరుగుతున్నది. భారత ప్రభుత్వంతో సంప్రదించి దిగుమతి సుంకం తగ్గించకుండా చర్యలు తీసుకోవటమైనది. అందువల్ల మన దేశంలో ముడి పామాయిల్ ధర తగ్గటంలేదు. దీనివల్ల ఆయిల్‌పామ్ రైతులు తమ పంటపై మంచి ధరను పొందుతున్నారు.

ఇ) మన రాష్ట్రంలోని 11 జిల్లాల్లో, అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, ఖమ్మం జిల్లాల్లో ఆయిల్‌పామ్ పంట పండుతున్నది. మన రాష్ట్రంయందు అధికంగా ఈ పంటను ఉభయగోదావరి, కృష్ణా మరియు నెల్లూరు జిల్లాల్లో పండిసున్నారు. ఈ పంటను పండించుటకు ఒక హెక్టార్‌కు రూ.21,000 రాయితీగా ఇవ్వబడుచున్నది. ఈ రాయితీ ఆయిల్‌పామ్ మొక్కపైన, సాగుబడికి ఇవ్వబడుచున్నది. ఇంతేకాకుండా రైతులలో అవగాహన పెంపొందించేందుకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు మరియు క్షేత్ర సందర్శనలు కూడా నిర్వహించబడుచున్నవి.

మేడమ్ స్పీకర్: సభ్యులు సప్లిమెంటరీస్ అడిగిన తరువాత మీరు సమాధానం చెబుదురుగాని ముందు క్వశ్చన్‌కు ఆన్సర్ మాత్రమే చదవండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, నేను చెప్పవలసినది మీరే చెప్పారు. మాకు సప్లై చేసిన సమాధానం వేరు, వారు చెప్పింది వేరు. నేను ఏమైనా సప్లిమెంటరీస్ అడిగితే వారు సమాధానం చెప్పాలి. క్వశ్చన్‌కు సమాధానం చెప్పకుండా ఏవేవో చెబితే మేమేమి అడగాలి. మేమడిగిన మొదటి ప్రశ్నకు అవునండీ అని అంగీకరించారు. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో సాగుచేస్తున్న పామాయిల్ విస్తీర్ణం ఎంత? దిగుబడులు ఎంత? దిగుబడి తగ్గిందని ఒప్పుకున్నారు. రికార్డ్స్ ఉంటే అది కూడా తెలియచేయండి. ఇటవలి కాలంలో ఈ పంట సాగు, దిగుబడులు గణనీయంగా తగ్గిపోవటానికిగల కారణం ఏమిటి? మన రాష్ట్రంలో పామాయిల్ పండించే రైతులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వటానికి ఆయిల్‌పామ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌గాని, అందుకు సంబంధించిన సంస్థనుగాని ఎక్కడైనా మీరు నెలకొల్పారా? మంత్రిగారు సమాధానం ఇస్తూ ఇక్కడ పంట పండించిన రైతులకు ప్రోత్సాహకం అందించటానికి కేంద్రప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుని సుంకాన్ని కొనసాగించేట్లు చేశామని అంటున్నారు. ఇది రైతులకు ప్రోత్సాహకమా? కేంద్రప్రభుత్వం వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని కొనసాగిస్తే ఇక్కడి రైతులకు అది ఏవిధంగా ప్రోత్సాహకం? మీవద్ద రికార్డ్స్ ఉన్నాయో, లేదో నాకు తెలియదు. రూ.10,000 కోట్ల విలువైన వంటనూనెలను మన దేశం దిగుమతి చేసుకుంటున్నది. ఇదా మీరిచ్చే ప్రోత్సాహకం? ఇది పంట పండించే రైతులకు ప్రోత్సాహకమా, నిరుత్సాహకమా? ఒక్కసారి మీరే ఆలోచించండి.

ఉ.9.00

అలాగే మన రాష్ట్రంలో వంటనూనెలకు సంబంధించిన వాణిజ్య పంటలుగా వున్న వేరు సెనగ, కుసుమ, సన్‌ఫ్లవర్ మొదలైన వాటికి ఇటీవలి కాలంలో వర్షాలు సరిగా లేక తెగుళ్లు వచ్చి దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. అందువల్ల మనం ఈ ఆయిల్ పామ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరమేర్పడింది. ఈ ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నేను స్పెసిఫిక్‌గా అడిగాను. మీరు సమాధానంగా ఒక చోట దిగుబడి తగ్గిందని మరొక చోట పెరిగిందని అంటున్నారు. తగ్గిందేదో, పెరిగిందేదో మాకు సరిగా అర్థం కాలేదు. కాబట్టి ఆ వివరాలను డిఫరెన్సియేట్ చేసి చెప్పాలని కోరుతున్నాను. అట్లాగే మీరు పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకు ఇచ్చే ప్రోత్సాహకాల గురించి అడిగితే పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని కొనసాగించే విషయం చెబుతున్నారు. నేను అడిగింది మీరు సబ్సిడీలేమైనా ఇస్తున్నారా? ఇస్తే ఏ రూపంలో ఇస్తున్నారు? ఒక్కొక్క రైతుకు గరిష్టంగా ఎంత ఇస్తున్నారు?

డా.జి.చిన్నా రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, మన రాష్ట్రంలో 11 జిల్లాలలో ఆయిల్ పామ్ సాగు చేయడానికి నాలుగు లక్షల పది వేల ఎకరాల విస్తీర్ణం అనువుగా వున్నట్లు గుర్తించామన్నారు. దీనిలో ప్రస్తుతానికి ఎన్ని లక్షల ఎకరాల్లో ఈపంట వేయడం జరిగింది? ఇంకా మిగిలిపోయిన ఏరియాను ఎన్ని సంవత్సరాల్లో కవర్ చేస్తారు? పామ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకున్నా వంట నూనెల ధరలు తగ్గకపోవడంతో పాటు ఇక్కడి రైతులకు తగిన ధరలు రాకపోవడం వల్ల ఈపంట సాగు విస్తీర్ణం తగ్గిందని అందువల్ల పామ్ ఆయిల్ పైదిగుమతి సుంకాన్ని కొనసాగిస్తామని కూడా చెప్పారు. చాల బాగుంది. దానితో పాటు సాగు సబ్సిడీ క్రింద రు.21 వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. ఇది హెక్టారుకా లేక ఎకరాకా? అదేవిధంగా ఈ సబ్సిడీని పెంచడానికి చర్యలు తీసుకుంటారా? మన దేశం వంట నూనెల ఉత్పత్తిలో చాలా డెఫిషియన్సీలో వున్నాము. డెవలప్డ్ కంట్రీస్‌లో చూస్తే తలసరి వినియోగం సంవత్సరానికి 20 కేజీల చొప్పున వుండగా మన పేద భారత దేశంలో కేవలం ఐదు కేజీలు మాత్రమే వున్నది కాబట్టి మన రాష్ట్రంలో వేరుసెనగ ఈల్డ్‌ను ఎక్కువగా ఇంప్రూవ్ చేసుకోలేకపోతున్నాము. కాబట్టి ఈ పామ్ ఆయిల్ సాగుపై ఆధారపడితే ఉపయోగముంటుంది. అందుకే మన దేశంలో ఐడెంటిఫై చేసిన ఆయిల్ పామ్ సాగు విషయంలో మన రాష్ట్రంలో 50 శాతం పైగా వుండటం శుభ పరిణామం. అందువల్ల ఈ పంట సాగు విషయంలో ఎక్కువ ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబు రావు(చీపురుపల్లి): అధ్య క్షా, ఆయిల్ పామ్ సాగు గత కొద్ది సంవత్సరాల్లో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో కూడా ఎక్కువగా చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళంలోని రాచేరు, రణస్థలం, హీరమండలం, అదేవిధంగా విజయనగరం

జిల్లాలోని సాలూరు, మామిడిపల్లి, మక్కువ, పాచిపెంట, చీపురుపల్లి, గరివిడి ప్రాంతాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ పంటను 24 గంటల్లోగా ఫ్యాక్టరీకి తరలించి రిఫైన్ చేయకపోతే దిగుబడి తగ్గిపోయే ప్రమాదముంది. కాబట్టి ఈ రెండు జిల్లాలలో సాగవుతున్న ఈ పంటను దృష్టిలో పెట్టుకొని ఆయిల్ పామ్‌ను రిఫైన్ చేయడానికిఆ జిల్లాలలో ఈ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అదేవిధంగా ఈ పంట సాగు కోసం ఆ జిల్లాలలోని రైతులు స్ప్రింక్లర్ల కోసం, డ్రిప్ ఇరిగేషన్ కోసం ఆరు మాసాల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. సబ్సిడీ మీద వాటిని ఆ రైతులకు ఎప్పటిలోపల వాటిని ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణస్వామి నాయుడుః అధ్యక్షా, ఈ పామ్ ఆయిల్ సాగుగురించి ప్రోత్సాహకాల గురించి, గిట్టుబాటు ధరల గురించి గౌ.సభ్యులు చల్లా రామకృష్ణా రెడ్డి గారు, చిన్నా రెడ్డి గారు, గద్దె బాబు రావు గారు కొన్ని విషయాలు అడిగారు. ఈ పంట సాగుకు సబ్సిడీ కింద హెక్టారు మొక్కలకు రు.5400 అదేవిధంగా ఎరువుకు రు.15,500 చొప్పున మొత్తం రు.21 వేల రూపాయలు ఇస్తున్నాము. అయితే సబ్సిడీని పెంచడానికి ప్రస్తుతానికి అవకాశం లేదు. అంతే కాకుండా మనకున్న పరిస్థితులను బట్టి మన రాష్ట్రంలో ఈ రైతులకు సాగు విషయంలో కాని, గిట్టుబాటు ధరల విషయంలో కాని సంబంధిత అధికారులు ఆయా రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి తగు సూచనలు, సలహాలనిస్తూ వారికి అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నారు. ఈ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నాము. ఈ పంటను 24 గంటల్లోపల వినియోగించుకునేవిధంగా కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయమంటున్నారు. అది చాలా ఉపయోగకరమైన విషయం. 24 గంటల్లో పంటను తీసుకువెళ్లి ఆయిల్ తీయడానికి ప్రొవైడ్ చేస్తున్నాము. అంతేకాకుండా డ్రిప్ సేద్యం కోసం సన్న, చిన్నకారు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 30 శాతం సబ్సిడీ కింద ఇస్తున్నాము. ఈ పంట సాగు కోసం ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్న ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రంలో ఈపంట సాగు కోసం ఎక్కువ మంది రైతులు ముందుకు వచ్చి ఈ పంటను సాగు చేయడానికి ఎంతో కుతూహలం చూపిస్తున్నారని తెలియజేస్తున్నాను.

## ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని పోచారం గ్రామం వద్ద వంతెన నిర్మాణం

ప్రశ్న నెం 3 ( నెం.7620-ఎస్)

శ్రీమతి కొండూరు పుష్పలీల (ఇబ్రహీం పట్నం)- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రాధాన్యతా ప్రాతిపదికపై ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గల ఇబ్రహీంపట్నంలోని పోచారం గ్రామం నుండి కర్నంగూడ గ్రామం వరకు రవాణా సౌకర్యార్థం ఒక వంతెన నిర్మాణం అత్యవసరమని ప్రభుత్వానికి తెలుసా?
ఆ) అయితే దుర్భిక్ష సహాయం కార్యక్రమం క్రింద ఆ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి( డా. ఎన్. జనార్థన్ రెడ్డి)ః**

అ) అవునండీ
ఆ) జిల్లా కలెక్టర్ ఈ పనిని డిఆర్‌పి గ్రాంటు మ్యాచింగ్‌తో ఎస్‌జిఆర్‌వై(ఎస్‌సి) క్రింద మంజూరు చేశారు. ఈ పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుంది .

శ్రీమతి కె.పుష్పలీలః అధ్యక్షా, మంత్రి గారు    ఇబ్రహీంపట్నంలో బ్రిడ్జినిర్మాణం కోసం  గత ంలో కలెక్టర్ గారు రు. 15 లక్షలు  మంజూరు చేశారని చెప్పారు.       కాని ప్రస్తుత కలెక్టర్ గారు  అది క్యాన్సిల్ అయ్యిందని చెబుతున్నారు. ఏది వాస్తవమో తెలియకుండా వుంది. ఆ బ్రిడ్జి నిర్మాణం  వల్ల ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఎంతో ఉపయోగముంటుంది. ఆ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టకుండా క్యాన్సిల్ చేస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుంది. వారు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి  ఈ విషయంలో  వాస్తవాలేమిటో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః   అధ్యక్షా, ఎంక్వైరీ చేయించి వాస్తవాలు తెలుసుకుంటాను.  ఒకవేళ క్యాన్సిల్ అయి వుంటే ఎం.ఎన్.పి గ్రాంటు నుంచి మంజూరు చేయించడానికి చర్యలు తీసుకుంటాం .

ఉ.9.10

## హైదరాబాదులోని సైదాబాద్ వద్ద గల హనుమాన్ దేవాలయ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం. 4 (7612-ఫై)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదులోని సైదాబాదు  వద్ద గల ఇంటి నెం. 16-1-490, 491లో గల హనుమాన్ మందిరానికి చెందిన 2700 గజాల  విస్తీర్ణం గల భూమిని 1960 సంవత్సరంలో దేవాదాయ ఆస్థిగా నమోదు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో ఆ దేవాదాయ ఆస్తి  కొంతమంది మహంతుల దురాక్రమణకు గురైన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) ఆ 2700 గజాల భూమిని దేవాలయ భూమిగా పేర్కొంటూ రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయినచో, ఆ దేవాలయ భూమిని పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ దండు శివరామరాజు)ః**

అ) అవునండీ. ఆ దేవాలయానికి  2719.02 చదరపు గజాల స్థలం ఉంది.

ఆ) శ్రీ రామ్ ప్రసాద్ కుమారుడైన శ్రీ గురు ప్రసాద్   మరియు శ్రీ గణేష్ ప్రసాద్‌లు పూజారుల హోదాలో ఆ ఆస్తిలో కొంతభాగాన్ని అంటే వరుసగా 48 గజాలను, 100 చదరపు గజాలను స్వాధీన పరుచుకున్నారు.

ఇ) అవునండీ.

ఈ)	ఈ విషయం మరలా హైకోర్టులో పెండింగులో ఉంది.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి (నగరం) : ఇది సైదాబాద్, హనుమాన్ మందిరానికి సంబంధించినది. గతంలో కోర్టులో ఒ.ఎ. 36/87, సి.సి.ఎ 36/82 కేసులు ఉన్నాయి. దేవాదాయ శాఖ ఉద్యోగస్తులు, మఠంలో పనిచేసే కొంతమంది కలిసి ఒక అసిస్టెంట్ కమీషనర్ సహకారంతో విత్‌డ్రా చేశారని చెప్పి అలాగే దీనికి సంబంధించినటువంటి భూమి 2700 చ.గలను 900 చ.గజాలుగా రికార్డుల ద్వారా తారుమారు చేశారని, 22.9.01 న జరిగిన అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ విషయంపై ప్రశ్నించినప్పుడు గౌరవ మంత్రి గారు దేవాదాయశాఖ ఈ భూమిని గురించి పర్యవేక్షిస్తామని హామి ఇచ్చారు. ఇంతవరకు దీనికి సంబంధించి దేవాదాయశాఖ ఉద్యోగస్తులు ఎవరైతే ఈ కుంభకోణంలో కూరుకొని ఉన్నారో, వాళ్లను పరిరక్షిస్తూఈ హనుమాన్ దేవాలయానికి సంబంధించినటువంటి ఆర్ఫ్ విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకున్నారు, ఉద్యోగస్తుల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు, ఈ రకంగా కొంతమంది పూజారుల పేరు మీద ఈ ఆస్తిని కబ్జా చేసినప్పుడు ప్రభుత్వపరమైన చర్యలు ఏమి తీసుకున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దండు శివరామరాజు : మేడమ్ స్పీకర్, కుంభకోణం ఏమి జరగలేదు. 22.9.01లో ఈ సభలో బాగా చర్చ జరిగింది, ఆ చర్చలో నేను ఈ రాజీని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ధారించిందని సమాధానం చెప్పాను. అట్టి రాజీ ప్రకారం దేవాలయానికి వెయ్యి చదరపు గజాలు, పూజారులకు వెయ్యి చదరపు గజాలు ఇద్దరికీ కలిపి ఇవ్వడం జరిగింది. మిగిలిన 2000 గజాలలో రాజీ ప్రతిపాదన జరిగినప్పుడు ఆ రాజీ ప్రతిపాదన మీద చర్చించాము. తదుపరి శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిగారి సలహా మేరకు వెంటనే కమీషనర్, ఎండోమెంట్స్ వారు ఆ రాజీ రద్దు చేయమని 10.12.01న ప్రభుత్వానికి రాసారు. ప్రభుత్వం 9.5.01న ఆ రాజీ ప్రతిపాదన రద్దు చేసింది. దాని మీద ఈ పూజారి గణేష్ ప్రసాద్ గవర్నమెంట్ రద్దుపరచిన ఆర్డర్ మీద 4.6.02న హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు విచారించి 11.9.02లో స్టే ఆర్డర్ పాస్ చేసింది. దానికి కౌంటర్‌గా గవర్నమెంట్ అడ్వొకేట్ వారి సలహా మేరకు పేరావైజ్ రిమార్క్స్‌తో పూర్తి వివరణ ప్రభుత్వం తరపున గవర్నమెంట్ అడ్వొకేట్ గారికి చేరింది. గవర్నమెంట్ అడ్వొకేట్ 19.5.03లో కౌంటర్ ఫైల్ చేయడం జరిగింది. ఇంతవరకు ఏ విధమైన తీర్పు రాలేదు. హైకోర్టు తీర్పు రాగానే ఆ భూమిని దేవాలయానికి దక్కేటట్లుగా చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి : వాస్తవానికి ఈ సర్వే నంబరులో ఉన్నటువంటి భూమి ఎంత, ఎంత వాళ్ల కబ్జాలో ఉందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. హైకోర్టులో రెండు కేసులకు సంబంధించి ఎ.జి గారి సహకారంతో ఎండోమెంట్స్ ఇ.ఒ గారి సహకారంతో దేవస్థానానికి సంబంధించినటువంటి గణేష్ ప్రసాద్, గురు ప్రసాద్ వీళ్లంతా కలిసి కాంప్రమైజ్ అయ్యారని, వాస్తవానికి ఈ ఆస్తి ఎంతవరకు కబ్జాలో ఉందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ దండు శివరామరాజు : అధ్యక్షా, ఆస్తి 2719.07 అని చెప్పాను. 700 చ.గజాలు మున్సిపాలిటీ వారు రోడ్డు బయట నుండి తీసుకున్నారు. మిగిలిన 2000లలో సగం పూజారులకు, సగం దేవస్థానానికి అని ఒక రాజీ ప్రతిపాదన జరిగింది. మీ సలహా మేరకు , కోర్టు తీర్పు మేరకు అది చెల్లదని మా కమీషనర్ గారు ప్రభుత్వానికి రాసారు, దానిని మేము ఆమోదించాము. ఆ ఆమోదం ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇందులో ఏ అన్యాయం జరగలేదు.

## రాష్ట్రంలో బిందు సేద్య పద్ధతి

ప్రశ్న నెం. 5 (7928)

సర్వశ్రీ కె. రేవతిపతి(టెక్కలి), డి.శివరామ్(కందుకూరు), శ్రీమతి ఆర్.శోభ (మదనపల్లి), శ్రీమతి పి.సాయి కల్పన (గిద్దలూరు)–గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో రు. 1250 కోట్లు వ్యయంతో బిందుసేద్య విధానాన్ని అమలు చేయబోతున్న విషయం వాస్తవమేనా,

ఆ) తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని సాధించడానికి రాష్ట్రంలో బిందుసేద్య విధానాన్ని ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా,

ఇ) అయితే, దానిని రాష్ట్రంలో ఎప్పుడు అమలు చేయడమవుతుంది?

**చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ పి. నారాయణస్వామి నాయుడు):**

అ) అవునండీ. సుమారు రు. 1200.00 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో బిందుసేద్యం, స్ప్రింక్లర్ ఇరిగేషన్, గ్రావిటిఫెడ్‌డ్రిప్ వ్యవస్థలు, రెయిన్‌గన్స్ తో సహా ఆంధ్రప్రదేశ్ మైక్రో సాగునీరు ప్రాజెక్టును మన రాష్ట్రంలో అమలు చేయాలని ప్రతిపాదించడమయింది.

ఆ) అవునండీ.

ఇ) రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎ.పి.ఎం.ఐ.పి అమలును ప్రారంభించడమవుతుంది.

శ్రీ కె. రేవతీపతి : అధ్యక్షా, ఈ ప్రశ్నకు మన హార్టీకల్చర్ మినిస్టర్‌తోబాటు, ఎలక్ట్రికల్ మినిస్టర్ గారు కూడా స్పందిస్తే బాగుంటుందని నా రిక్వస్ట్. రాష్ట్రంలో తీవ్రమైన కరవు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఏదైతే డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ ప్రమోట్ చేస్తున్నామో, అది సర్వత్రా హర్షనీయమైన పద్ధతి. స్టైస్ మండల్స్‌లో వెయ్యి ఎకరాల వరకు డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను ప్రమోట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏ ఏ పేరామీటర్స్‌తో 1000 ఎకరాలను సెలక్ట్ చేయడం అనేది మొదటి ప్రశ్న. అదే విధంగా బోర్‌వెల్స్, మోటార్స్ అగ్రికల్చర్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఉన్నవారికే ఇస్తారా, లేక అధనంగా ఎలక్ట్రికల్ అగ్రికల్చర్ పంప్ సెట్స్ ఇచ్చి రైతులను ప్రోత్సహించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? అదే విధంగా, బోర్‌వెల్స్, మోటర్స్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ డ్రిప్ ప్రకారంలో కూడా యూనిట్‌గా తీసుకొని బ్యాంక్ వారితో సంబంధిత అధికారులు కో-ఆర్డినేషన్ చేసుకొని రైతులకు సహకరించే చర్యలు ప్రభుత్వం ఏమైనా చేబడుతుందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

డా.డి. శివరాం : మేడమ్ స్పీకర్, ఈ డ్రిప్ ఇరిగేషన్‌కి ఒక నేషనల్ టాస్క్‌ఫోర్స్ వేసి దానికి ఛైర్మన్‌గా మన ముఖ్యమంత్రి గారిని ఏర్పాటు చేయడం అనేది అభినందనీయం. మీ ద్వారా సి.యం గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని కుప్పం ఎక్స్‌పర్మెంట్ జరిగింది. చాలా సక్సెస్‌ఫుల్‌గా మెట్ట ప్రాంతంలో వినియోగింపబడిన దానిని ఆధారంగా పెట్టుకొని ఆంధ్ర రాష్ట్రంలో మిగతా మెట్ట ప్రాంతాలైన ప్రకాశం జిల్లా, కందుకూర్ లాంటి ప్రాంతాలకు ఈ ఎక్స్‌పర్మెంట్ ఏమైనా విస్తరించే అవకాశం ఉందా, ఎందుకంటే మెట్ట ఇరిగేషన్ is nothing but sprinkle irrigation కాబట్టి అది ఒక టైం లోపలే పెట్టారా, లేదా ప్రాసెస్ కంటిన్యూ చేస్తారా అన్న విషయం మీ ద్వారా తెలుసుకోవాలని కోరుతున్నాను. అలాగే ఇన్‌లాండ్ ట్రైబల్స్ ఎరుకల, యానాదుల వారు చాలా మంది ఉన్నారు. 90% సబ్సిడీ ఇచ్చినా కూడా పొలాల్లోకి మిగతా 10 % సబ్సిడీ వేసి కట్టుకోలేని పరిస్థితి ఉంది. నీళ్లకు ఆ పది శాతం వెలుగు తోబాటు, ఎస్.సి కార్పొరేషన్ ద్వారా లింకప్ చేసి మిగతా 10 శాతం కూడా వారికి సహాయం చేసి డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ ఇచ్చే అవకాశం ఉంటే బాగుంటుందని ఎక్స్‌పోజ్ చేస్తున్నాను. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మాల్కాపురం మరియు కందుకూర్ డివిజన్స్‌లో ఈ మట్టం ఎక్స్‌పర్మెంట్ డ్రిప్ ఇరిగేషన్‌కు ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీమతి ఆర్.శోభ: అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎన్ని ఎకరాలు ఈ డ్రిప్ ఇరిగేషన్ సిస్టంలోకి వసుంది. అలాగే ఎంత మంది రైతులు ఇంతవరకు ధరఖాస్తులు పెట్టుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ హ్యాండ్లింగ్‌లో ఎన్ని అవరోధాలు ఎదుర్కుంటున్నారు,

రైతులకు ప్రత్యేకంగా ఈ టెక్నికల్ ట్రైనింగ్ అనేది ఎప్పుడు ఇవ్వబోతున్నారు. అందుకోసమని ప్రత్యేకంగా ఈ టెక్నికల్ నోహో కోసం ఆపరేషన్ మెకానిక్స్ ఎప్పటికి ఇస్తారు?
ఉ.9.20

శ్రీమతి వి.సునీతా లక్ష్మా రెడ్డి(నరసాపూర్): అధ్యక్షా, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో ఉన్న నీటిని సద్వినియోగపరచుకోవాలని వందలాది మంది రైతులు అప్లికేషన్స్ పెట్టిన మాట వాస్తవమేనా? ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినపుడు సబ్సిడీపైన డ్రిప్ ఇరిగేషన్ శాంక్షన్ చేస్తామని వాగ్దానం చేశారు. కాని ఇంతవరకు శాంక్షన్ చేయలేదు. దీని గురించి రైతులు చాలామంది ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అక్టోబర్ 1 వ తేది నుండి దీనిని లాంచ్ చేస్తామన్నారు, వాస్తవమేనా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి.సాయికల్పనా రెడ్డి: అధ్యక్షా, కరువు వచ్చినపుడు హార్టికల్చర్ క్రాప్స్ పూర్తిగా నష్టపోయారు. కొన్ని సందర్భాలలో టాంకర్స్‌తో నీళ్లు తెచ్చి చెట్లను పెంచిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు వాటిని పూర్తిగా కట్ చేసి సాగు చేయాలి. సబ్సిడీ యాభై శాతం కాకుండా ఇంకా కొంచెం ఎక్కువ శాతం ఇస్తే బాగుంటుంది. ఒక ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది? జిల్లాల వారీగా ఎంత డబ్బు కేటాయిస్తారనేది స్పెసిఫిక్‌గా తెలపాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎమ్.ఎస్.పార్థ సారధి(కదిరి): అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఈ పథకం 90 శాతం సబ్సిడీతో అమలులో ఉండేది. కాని, ఇప్పుడు 66 శాతం సబ్సిడీ మాత్రమే ఇస్తున్నారు. అనంతపురం జిల్లా కరువు ప్రాంతం . కాబట్టి 90 శాతం సబ్సిడీ అమలు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, తక్కువ నీరు ఉన్న మెట్ట ప్రాంతాలలో , భూగర్భ జలాలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో బిందు సేద్యం చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఏ ఏ జిల్లాలలో ఏ ఏ ప్రాంతాలలో బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నారో చెప్పగలరా? రైతాంగాన్ని ఆదుకోవడానికి బిందు సేద్యంలో పూర్తి సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

SRI YOUNIS SULTAN(Khammam): Madam Speaker, through you I would like to know from the Government as to how much money has been allocated towards this drip irrigation for the last five years. I would further like to know that for the last twenty years, the Government of India has been giving subsidy for this purpose, whether that subsidy is being utilised by the Government of Andhra Pradesh.

శ్రీ పి. నారాయణ స్వామి నాయుడు : అధ్యక్షా అన్ని మెట్ట ప్రాంతాలలో రెండు సంవత్సరాల కాలంలో 2.5 లక్షల హెక్టార్లలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు తొంభై శాతం సబ్సిడీ మరియు పది శాతం బ్యాంకు రుణం ఏర్పాటు చేస్తుంది. బోర్‌వెల్స్, విద్యుత్ ఇంజన్ ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. కాబట్టి రైతులు పై అంశాలను సమకూర్చుకొనవలసిన అవసరం ఉంది. సభ్యులు చాలామంది చాలా విషయాలు అడిగారు. అనంతపురం జిల్లాలో 66 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుండి ఒక లక్షా నలభై తొమ్మిది వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ వివరాలు కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగింది. అన్ని పై అంశాలు పూర్తి చేసిన వారికి సత్వరమే అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. నీటి పారుదల సౌకర్యం లేని 879 మండలాలలో ఈ పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఈ పథకం క్రింద రెండు సంవత్సరాలలో రెండు లక్షల యాభై వేల హెక్టార్లలో ఉద్యాన వన పంటలకు, వ్యవసాయ పంటలకు, పట్టు పంటలకు , చక్కెర రంగానికి యాభై శాతం రాయితీతో ఒక రైతుకు యాభై

వేలరూపాయలు మించకుండా అమలు చేయబడుతుంది. ఈ పథకం మొత్తం ఖరీదు రు.1200 కోట్లు. వివిధ పంటలకు ఖరీదు నిర్ణయించే ప్రక్రియ ఏడు కంపెనీల ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. అవి ప్రీమియర్ ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్, జెయిన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్, నీటాఫిమ్ లిమిటెడ్, ప్లాస్టరో ప్లాసన్ ఇండస్ట్రీస్, పరీక్షితీ ప్లాస్టిక్, ఇపిపి ఇండస్ట్రీస్, నాగార్జున ఆగ్రి రీసెర్చ్ డెవలప్‌మెంట్. ఆ ఏడు కంపెనీల పూర్వ చరిత్రను పరిశీలించి ఐఎస్ఐ ప్రమాణాలను కలిగి ఉన్న వాటిని ఎంపిక చేయడం జరిగింది. ఐదు సంవత్సరాలలో పంటల దిగుబడి ప్రామాణికం చేసుకొని, చెల్లింపులు జరుపబడుతుంది. ఈ ధరఖాస్తులు మొత్తం మూడు లక్షల హెక్టార్ల విస్తీర్ణం కవర్ చేయడం జరుగుతుంది. మొత్తం రాయితీ రు.600కోట్లు, బ్యాంకు రుణం లేదా రైతుల భాగస్వామ్యం రు.600 కోట్లు. సన్నకారు, చిన్నకారు రైతులందరికి అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమం అమలు చేయడానికి సిద్ధ ంగా ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

## మెదక్ , సిద్దిపేట డివిజన్లలో ఫ్లోరైడ్ రహిత త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం .6(8268)

డా. ఎం .వి.మైసూరా రెడ్డి, శ్రీ పి.కిష్టారెడ్డి (నారాయణఖేడ్)– గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ) మెదక్, సిద్దిపేట డివిజన్లలోని 86 గ్రామలకు ఫ్లోరైడ్ సమస్య నివారణకు, ఫ్లోరైడ్ లేని త్రాగునీటిని ఏర్పాటు చేసేందుకు సుమారు రు.12.94 కోట్లతో మెదక్ త్రాగు నీటి పైలెట్ ప్రాజెక్టును చేపట్టిన విషయం వాస్తవమేనా?

ఆ) సదరు ప్రాజెక్టు కూడా నిరుపయోగమైన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు ( శ్రీ ఎస్. జనార్థన్ రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) లేదండీ, ప్రాజెక్టు పూర్తయింది. ప్రాజెక్టులో ఉద్దేశించిన 86 జనావాసాలకుగాను 94 జనావాసాలకు ఫ్లోరైడ్ లేని నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి: అధ్యక్షా, నిర్మాణంలో చాలా అవకతవకలు జరిగాయని అన్నాను. త్రవ్విన పైప్‌లైన్లను మరల త్రవ్వడం జరిగింది. పాత ట్రాన్స్‌ఫార్మర్లకు కనెక్షన్ ఇప్పించడం, లో కాస్ట్ మెటీరియల్, ట్యాంక్స్ వాడడం వల్ల అవన్నీ తుప్పు పడుతున్నాయని, పని నాశి రకంగా జరిగిందన్లి ఆ పథకం సక్రమంగా పని చేయడం లేదని ప్రశ్నించాను. మెదక్ జిల్లాలో దీని గురించి సిటిజన్ క్లబ్ వారు ముఖ్యమంత్రిగారికి రిప్రజంటేషన్ కూడా ఇచ్చారు. అవకతవకలు జరిగాయని, పని నాశి రకంగా జరిగిందని, పని సక్రమంగా చేయడం లేదనే దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించాను.

శ్రీ పి.కిష్టారెడ్డి: అధ్యక్షా, ఈ పథకమే కాకుండా నెదర్‌ల్యాండ్స్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ క్రింద మెదక్ జిల్లాలో నారాయణఖేడ్,జహీరాబాద్, ఆందోల్ నియోజక వర్గాలలో కూడా ఈ పథకం తీసుకున్నారు. కాని ఇంత వరకు యాభై శాతం పని కూడా చేయడం లేదు. పంచాయితిరాజ్ శాఖా మంత్రిగారు సంగారెడ్డి వచ్చినపుడు వారి దృష్టికి తేవడం జరిగింది. మా ఇన్‌ఛార్జ్ మంత్రిగారైన దేవేందర్ గౌడ్ గారి దృష్టికికూడా తేవడం జరిగింది. రు.4.5 కోట్ల రూపాయలు రీప్లేస్‌మెంట్‌కు, పైప్స్‌కు ప్రతిపాదన

పంపామని చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు వాటిని రీప్లేస్‌మెంట్ చేయలేదు. 106 గ్రామాలకు పైప్స్ రీప్లేస్ చేసి, మోటార్సును కొత్తగా రీప్లేస్ చేసి, ఎన్ని రోజులలో ఆ గ్రామాలకు నీళ్లు అందిస్తారని అడుగుతున్నాను.

ఉ.9.30

డా.ఎన్. జనార్థన రెడ్డి : గౌరవనీయులైన మైసూరారెడ్డి గారు వేసిన ప్రశ్నను చదివి వినిపిస్తాను.

(1) మెదక్, సిద్దిపేట డివిజన్లలోని 86 గ్రామాలకు ఫ్లోరైడు సమస్య నివారణకు, ఫ్లోరైడు లేని త్రాగునీటిని ఏర్పాటు చేసేందుకు సుమారు 12.94 కోట్లతో మెదక్ త్రాగునీటి పైలెట్ ప్రాజెక్టును చేపట్టిన విషయం వాస్తవమేనా?

నా సమాధానం అవునండి.

(2) సదరు ప్రాజెక్టు కూడా నిరుపయోగమైన విషయం వాస్తవమేనా?

లేదండి అని చెప్పాను. అంటే దానికి కూడా మొట్టమొదట 86 గ్రామాలలో 3 గ్రామాలను డిలేట్ చేసి 11 గ్రామాలను కలిపినట్లయితే మొత్తం 94 గ్రామాలకు నీళ్లు యివ్వడం జరిగింది.

(3) ఉత్పన్నం కాదండి. అదే విధంగా ఎన్.ఏ.పి. గురించి కిష్టారెడ్డిగారు అడిగారు. ప్రశ్న అడిగినదానికి సమాధానం యివ్వడం జరిగింది. దాని గురించి సపరేట్‌గా వేరే రూపంలో రమ్మనమని వస్తే మేము సమాధానం చెప్పడానికి సిద్ధముగా వున్నాము.

డా.ఎం .వి. మైసూరా రెడ్డి : నిరుపయోగం అంటే పూర్తి నిరుపయోగం కాదు, పని నాసిరకంగా జరిగింది, సక్రమంగా పని చేయడం లేదని అర్థము. అందుకు సమాధానం చెప్పండి. మీ శాఖ ఏవిధంగా పనిచేస్తుందో చెప్పండి. మంత్రిగారు ఆస్ట్రేలియా కూడా వెళ్లివచ్చారు. మీరు ఒరిజినల్‌గా ఎస్టిమేట్ వేసిన 49 కోట్ల రూపాయలను తరువాత దానిని 65 కోట్ల రూపాయలకు రివైజ్‌డ్ శాంక్షన్ ఇచ్చారంటే దాదాపు 11 కోట్లు పెరిగింది. ఎస్.ఎన్.పి. క్రింద 49 కోట్లు, నాబార్డ్ క్రింద 11.5 కోట్లు. ఎందుకు నాబార్డ్ క్రింద చేర్చవలసి వచ్చింది. పనులు సక్రమంగా జరగక పోవడం వల్లనే మరలా రెక్టిఫై స్కీమును ఫంక్షన్ చేయడం కోసం మీరు నాబార్డ్ క్రింద చేశారు. నాసిరకం పనులు జరిగాయన్న దాని మీద ఏ విధమైన విచారణ చేయిస్తారు?

డా.ఎన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, వారి ప్రశ్న మెదక్ డ్రింకింగ్ వాటర్ సప్లయ్‌కి సంబంధించినది. కాని సిద్దిపేట దగ్గర వున్న సిడబ్ల్యుఎస్ ప్రాజెక్టు సమస్య తీసుకొని అడుగుతున్నారు. దానిని వారు ఒకసారి వెరిఫై చేసుకొని అడిగితే సమాధానం చెప్పడానికి మేము సిద్ధముగా వున్నాము. ఈనాడు మెదక్ డ్రింకింగ్ వాటర్ సప్లయ్ 12.94 కోట్ల రూపాయలకు గాను 11 కోట్ల రూపాయలకే పూర్తి చేయడం జరిగింది. దయచేసి వెరిఫై చేయండి.

శ్రీ పి. కిష్టా రెడ్డి : మంత్రిగారు సంగారెడ్డి జిల్లా పరిషత్తు జనరల్ బాడీ మీటింగులో 4.50 లక్షలకు ప్రతిపాదనలు రాగా 1.60 లక్షలు రిలీజ్ చేస్తామని చెప్పారు. దానికి సమాధానం చెప్పకుండా దాటి వేసి సపరేట్‌గా క్వొశ్చన్‌తో రమ్మనమని అంటే ఎలాగండీ? త్రాగునీటి సమస్యపై వారు సరైన సమాధానం చెప్పకుంటే ఎలా? అని మేము అడుగుతున్నాము. స్పెసిఫిక్‌గా మీరు ఇచ్చిన ఎస్యూరెన్స్‌కి మీరు ఏ విధంగా, ఎప్పుడు సమాధానం ఇస్తారో చెప్పండి.

డా.ఎన్. జనార్థనరెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్నకు అదే సమాధానం. ఎన్.ఏ.పి. స్కీము గురించి కొంత అవసరముంది అని చెప్పాను. Definitely, I will I look into it.

MADAM SPEAKER: From now onwards, single supplementaries.

## కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపాన రాక్‌గార్డెన్ అభివృద్ధి

ప్రశ్న నెం .7 (8020)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు(నందిగామ) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పర్యాటకశాఖ, కర్నూలు నుండి సుమారు 20 కిలో మీటర్ల దూరంలోని ఊర్వకల్లు సమీపంలో 200 ఎకరాలలో రాక్‌గార్డెన్‌ను అభివృద్ధి పరచాలని నిర్ణయించిన మాట నిజమేనా?

ఆ) ఫాన్సీ లైట్లు, ఫౌంటెన్స్, రెస్టారెంటు, ఎమ్యూజ్‌మెంటు పార్కుతో గార్డెన్‌ను అభివృద్ధిపరచడానికి శాఖ ఒక ప్రాథమిక ప్రణాళికను రూపొందించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయం ప్రస్తుతం ఏదశలో వున్నది ?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ( శ్రీ టి. శ్రీనివాస యాదవ్ ):**

అ) అవునండి

ఆ) ప్రాథమిక ప్రతిపాదనలలో కేవ్ రెస్టారెంట్, ఒక మ్యూజియం, ల్యాండ్ స్కేపింగ్, రాక్ ఇల్యుమినేషన్, పవర్ సదుపాయాల అభివృద్ధి చేరివున్నాయి.

ఇ) జిల్లా యంత్రాగం భూమిని ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు బదిలీ చేయడం జరిగింది. సవివరమైన ఇటువంటి ఉద్దేశముతో ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావు : అధ్యక్షా, ఈ రాక్ గార్డెన్ ప్రాజెక్టుకు ఎంత వ్యయం అంచనా వేశారు? ఎప్పటిలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు వలన ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని ఎంతమందికి ఉపాధి దొరికే అవకాశం వుంది? ఈ ప్రాజెక్టుకు నాలుగు కిలోమీటర్ల దూరంలో చాలా పురాతనమైన కాలువబుగ్గ రామేశ్వరస్వామి దేవాలయం వుంది. తిరుపతికి వెళ్లే యాత్రికులు అక్కడ ఆగే అవకాశం వుంది. ఈ ప్రాజెక్టులో దీనిని కూడా అనుసంధానం చేసి, దేవాదాయ శాఖ వారితో మాట్లాడి, ఆ దేవాలయం అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుతో అనుసంధానం చేసినట్లయితే ఎక్కువ మంది యాత్రికులను పర్యాటక శాఖ ఆకర్షించే అవకాశం వుంది కాబట్టి దానిని కూడా కన్సిడర్ చేసే ఆలోచన వుందా అని మీద్వారా అడుగుతున్నాను. కర్నూలు జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత గల బెలూమ్ గుహల అభివృద్ధి కోసం, ఆ ప్రాంత అభివృద్ధి కోసం పర్యాటక శాఖ ఏఏ చర్యలు తీసుకుంటుంది? అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా రాక్ గార్డెన్స్‌ను ఇంకా ఏ ప్రదేశాలలో, ఏ ప్రాంతాలలో మీరు గుర్తించారు? గుర్తించినట్లయితే ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసే ఆలోచన వుందా? ఈ టూరిజం ప్రాజెక్టు వలన ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మందికి ఉపాధిని కల్పిస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ : కర్నూలు-నంద్యాల రాష్ట్ర హైవేలో కర్నూలు నుండి సుమారు 20 కిలో మీటర్ల దూరంలో ఓరువగల్లు గ్రామం వుంది. గౌరవసభ్యులు అడిగిన విధంగా వీలైనంత త్వరలో మార్చి 2000 లోగా టేకప్ చేయాలని అనుకుంటున్నాము. దీని వలన సుమారు 15 మందికి ఉపాధి రావడం జరుగుతుంది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక మందికి 1998 పాలసీ అనౌన్స్ చేసిన తరువాత ప్రతి సంవత్సరము ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరిగింది. భారతదేశంలో రెండవది అయిన బెలూమ్ గుహల కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ప్రతి రోజూ సుమారు 800 మంది పర్యాటకులు ఆ ప్రాంతానికి రావడం జరుగుతుంది. ఫ్యూచర్‌లో వాటికి సంబంధించి అనేక ప్లాన్స్ తయారుచేస్తున్నాము. ఎకామిడేషన్‌కు, రెస్టారెంట్‌కు, హైవే ఎమినిటీస్‌కి సంబంధించి చేయాలని అనుకోవడం జరుగుతుంది.

రాక్‌గార్డెన్స్ వలన 15 మందికి ప్రత్యక్షంగా, 60,70 మందికి పరోక్షంగా ఉపాధి దొరికే అవకాశం వుంది. రాక్‌గార్డెన్స్‌ను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను తీసుకోవడం జరుగుతుంది. నెక్లెస్ రోడ్డు ప్రాంతంలో కూడా ఈ సంవత్సరం చివరి లోపల తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ దేవాలయం విషయంలో కూడా చేయడం జరిగింది. తిరుమలకు వెళ్లే వారు ఈ దేవాలయానికి రావడం అనేది అక్కడ ఆనవాయితీగా వస్తున్నందున తప్పకుండా ఆ ప్రాంతాన్ని కూడా ఇందులో పొందుపరచడం జరుగుతుందని చెబుతున్నాను.

## మెదక్ జిల్లాలోని నర్సపూర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం

ప్రశ్న నెం .8 (7626-టి)

సర్వశ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), ఎం . శిఖామణి(కోడుమూరు), ఎన్. రాజలింగం(చేర్యాల), బి. సారయ్య(వరంగల్) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో 15 లక్షల మంది పాఠశాలకు వెళ్లే వయస్సుగల గిరిజన పిల్లలు ఉండగా, 3 లక్షల మంది పిల్లలు మాత్రమే విద్యనభ్యసిస్తున్న మాట నిజమేనా?
ఆ) అయితే, మిగిలిన 80 శాతం గిరిజన పిల్లలకు విద్యను నేర్పించడానికి ఏవేని చర్యలు తీసుకుంటున్నారా?
ఇ) రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ నెలకొల్పిన మెదక్ జిల్లా, నర్సాపూర్‌లోని ఇంగ్లీషు మీడియం గురుకుల పాఠశాలలో టీచర్లను నియామకం చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి?
ఈ) సరిపడినంత మంది టీచర్లను నియమించకుండా పనిచేస్తున్న గురుకుల పాఠశాలలు ఎన్ని వున్నాయి. అందుకు గల కారణాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి మణికుమారి ):**

అ) లేదండి.
ఆ) ఉత్పన్నం కాదండి.
ఇ) షెడ్యూలు తెగలకు సంబంధించి నాలుగు ఇంగ్లీషు మీడియం రెసిడెన్సియలు పాఠశాలలకు గురుకుల నిర్వహణ క్రింద సిబ్బందిని మంజూరు చేస్తూ 9.9.2003వ తేదీగల సాంఘిక సంక్షేమ శాఖ ( గిరిజన సంక్షేమం విద్య-1) శాఖ జీ.ఓ. ఎం.ఎస్.నెం . 53 జీ.ఓ.లో ఉత్తర్వులు జారీ అయినవి. మంజూరు అయిన పోస్టులన్నింటినీ తక్షణమే భర్తీ చేయడానికి గురుకులం చర్య తీసుకుంటుంది. ఈలోగా గెస్ట్, పార్ట్ టైమ్ టీచర్లతో పాఠశాలలను నడుపుతున్నది.
ఈ) అన్ని గురుకుల పాఠశాలలకు సరిపడినంత టీచర్లను సమకూర్చడమైనదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రాష్ట్రంలో బడికి వెళ్లే వయస్సు వున్న పిల్లలు 15 లక్షల మంది వుంటే ఈ సమస్య ఉత్పన్నం కాదు అన్నారు. రాష్ట్రంలో గిరిజన పిల్లల్లో బడికి పోయే వయస్సు గల పిల్లలు ఎంతమంది వున్నారు? ఎంత మంది బడికి పోతున్నారు? అని నేను అడుగుతున్నాను. పోని వారికి మీరు తీసుకునే కార్యక్రమం ఏమిటి? బడికి పోయే పిల్లలలో డ్రాప్ అవుట్స్ ఎంత మంది వున్నారు? అందుకు మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దయచేసి ఆ వివరములను చెప్పమని అడుగుతున్నాను. రెండవది, ప్రభుత్వం గత 20 సంవత్సరముల నుంచి నడుపుతున్నటువంటి బెస్టోలబుల్ స్కూల్ స్కీమును తీసివేసి అదే నిధులతో రాష్ట్రంలో నాలుగు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ప్రారంభించామని చెబుతున్నారు. అవి ఎక్కడెక్కడ ప్రారంభించారు? ఈ ప్రశ్న వేసిన తరువాతనే మీ యొక్క సమాధానంలో 9.9.2003న అంటే ఈ రోజుకు 14,15 రోజుల ముందు మాత్రమే ఆర్డర్ చేశారు. 9వ తేదీన స్కూల్స్ ప్రారంభించి, ఉపాధ్యాయులు లేకపోతే ఏ విధంగా స్కూల్స్ నడుస్తాయి. అందుకని ఇంగ్లీషు మీడియం స్కూళ్లను 1వ తరగతి నుంచి పెట్టకుండా 5వ తరగతి నుండి అడ్మిషన్స్ పెట్టారు. ఈ నాలుగు ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌ను 1వ తరగతి నుండి ప్రారంభిస్తే బాగుంటుంది. ప్రభుత్వం తప్పక దీనిని పరిశీలించి 1వ తరగతి నుండి పిల్లల అడ్మిషన్స్ తీసుకుంటే బాగుంటుందని నేను అడుగుతున్నాను.

ఉ 9.40

ఈ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కు అవసరమైన ఫర్నిచర్ గాని ఇతర పరికరాలు గాని ఏమీ లేవు. ఇప్పటికే పిల్లలకు ఉండ వలసిన వసతులు, కావలసిన మెటీరియల్స్ గాని ఏమీ లేవు . ఫుల్‌ఫ్లెడ్జ్‌‌గా వీటికి ఎప్పటిలోగా టీచర్స్‌ను నియమిస్తారు? దయ చేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారిః అధ్యక్షా, పాఠశాల విద్యాశాఖ వారి గణాంక వివరాల ప్రకారం 12,07,475 మంది గిరిజన విద్యార్థినీ , విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మా డిపార్టుమెంటుకు సంబంధించినంత వరకు 3,82,428 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసించడం జరుగుతోంది. అదే విధంగా ఎక్కడైతే గిరిజన పిల్లలు బడికి వెళ్లడం లేదో అక్కడ వాళ్లు బడి కెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ స్కూల్స్‌ను 2002 వ సంవత్సరంలో హైదరాబాదు, వరంగల్, తిరుపతి, విశాఖపట్నంలలో ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదులో వసతులు సమకూర్చుకోలేకపోయి నందున ప్రస్తుతానికి తాత్కాలికంగా ఆ స్కూల్‌ను నర్సాపూర్‌లో నడుపుతున్నాం . అవసరమైన ఎకామొడేషన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత తిరిగి ఆ స్కూల్‌ను హైదరాబాదుకు మార్చడం జరుగుతుంది. ఈ స్కూల్స్‌లో ఐదవ తరగతి నుంచి విద్యార్థులను చేర్పించుకోవడం జరుగుతోంది. ఎందుకంటే ఒకటవ తరగతి పిల్లలు హాస్టల్స్‌లో ఉండలేరనే ఉద్దేశ్యంతో ఐదవ తరగతి నుంచి చేర్పించుకోవడం జరుగుతోంది.

## సోమశిల ఫాస్ట్‌ట్రాక్ ప్రాజెక్టు

ప్రశ్న నెం . 9(8011)

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కేంద్రప్రభుత్వం సోమశిల ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 130 కోట్లను మంజూరు చేసి, పనులను వేగవంతం చేయడానికి ఇదివరకే రూ. 60 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన మాట వాస్తవమేనా?

ఆ) అయితే, సోమశిల ఫాస్ట్ ట్రాక్ ప్రస్తుత దశ ఏమిటి?

ఇ) సోమశిల నుండి కండలేరు వరకు వరద ప్రవాహ కాలువ నిర్మాణంలో పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం చోటు చేసుకున్న మాట కూడా వాస్తవమేనా?
ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి( శ్రీ కె. శ్రీహరి):**

అ) అవునండీ. భారత ప్రభుత్వం రూ. 120 కోట్ల నూటికి నూరు శాతం కేంద్ర రుణ సహాయంతో ఫాస్ట్ ట్రాక్ కార్యక్రమం క్రింద సోమశిల ప్రాజెక్టును మంజూరు చేసింది. భారత ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడత రూ. 60 కోట్లతో సహా రూ. 104.525 కోట్లను విడుదల చేసింది.
**ఆ)** ఫాస్ట్ ట్రాక్ కార్యక్రమం క్రింద రూ. 60.00 కోట్ల వ్యయంతో 515 పనులను చేర్చ డం జరిగింది. రూ. 1761 లక్షల వ్యయంతో 243 పనులను పూర్తి చేయడం జరిగింది. రూ. 1698 లక్షల వ్యయం కాగల 139 పనులు జరుగుతున్నాయి. రూ. 2541 లక్షల వ్యయం కాగల మిగిలిన 133 పనులను ప్రారంభించవలసి వుంది.

భూసేకరణ కోసం ఫాస్ట్ ట్రాక్ కార్యక్రమం క్రింద రూ. 6000 లక్షల వ్యయంతో సోమశిల ప్రాజెక్టుకు పరివాహక ప్రాంతంలోని 1435 ఎకరాల పట్టా భూమిని 7700 నిర్మాణాలను సేకరించడానికి ఏర్పాటు చేయడమయింది. 759 ఎకరాల పట్టా భూములను, 305 నిర్మాణాలను ఇదివరకే సేకరించడం జరిగింది. మిగిలిన 676 ఎకరాల పట్టా భూములు, 7395 నిర్మాణాలను ఇంకా సేకరించవలసి ఉంది.
ఇ) లేదండీ.
ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, ఈ సోమశిల ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టు మంజూరైన తర్వాత, 1996 లో చేపట్టిన యాక్షన్ ప్లాన్‌ను ఎన్నిసార్లు రీషెడ్యూల్ చేయడం జరిగింది? మంత్రిగారు తాను ఇచ్చిన సమాధానంలో – మంజూరైన రూ. 120 కోట్లలో ఇప్పటివరకు విడుదలైన నిధులతో ఫలానా ఫలానా పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కాని 2003 జూన్ లోగా డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ మొదలైన వాటికి భూసేకరణ చేయవలసి ఉండగా, దాంతోబాటుగా ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. ఇంత జాప్యానికి తగిన కారణాలేమిటి? సిబ్బంది లేకనా, లేక మరేదైనా కారణాలున్నాయా? ముంపు గ్రామాలకు సంబంధించి నష్టపరిహారం ఎంత విడుదలైంది? అటవీ భూసేకరణలో ఏర్పడిన అడ్డంకలేమిటి? వాటిని ఎలా పరిష్కరిస్తారు? అధ్యక్షా, ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి గడువు వుంది. గడువు దాటిన మూడు మాసాల తర్వాత ప్రధానమైన ఉత్తర, దక్షిణ కాలువలకు సంబంధించి చేసిన లైనింగ్ ఊడిపోయిన విషయం మీదృష్టికి వచ్చిందా? పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి గల కారణమేమిటి? ప్రధాన కాలువలకు మరమ్మత్తులు చేయడం మాని ఫాస్ట్ ట్రాక్ పేరుతో ఒకే వర్షానికి పూడిపోయే పిల్ల కాలువలకు కోట్లాది రూపాయలు వెచ్చించడం ఎంతవరకు సబబని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను. 72 కిలోమీటర్ల పొడవు గల వర్క్‌లో 52 కిలోమీటర్ల మేరకు మాత్రమే వర్క్ జరిగింది. మిగతా 20 కిలోమీటర్లు త్రవ్వితే పిల్ల కాలువలకు నీరు ఎలా వస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను.

నిధుల దుర్వినియోగం జరిగిందనే విషయం గురించి మేము ప్రస్తావిస్తే, అలాంటిదేమీ జరగలేదని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఒక్క రాత్రే నెల్లూరు లాడ్జి గదిలో రూ. 1.80 కోట్ల విలువ గల బిల్లులను అంత ఫాస్ట్‌గా పాస్ చేసిన ఘనత ఫాస్ట్ ట్రాక్ పనులను పర్యవేక్షిస్తున్న అధికారికే దక్కింది, అది మీ దృష్టికి వచ్చిందా? అని అడుగుతున్నాను. ప్రధాన పనులను ప్రక్కకు పెట్టి, ఇంత ముఖ్యమైన విషయంలో అస్తవ్యస్తమైన పనులు ఎందుకు జరుగుతున్నాయో మంత్రిగారు తెలియజేయాలి. రైతు

లకు హామీలు ఇవ్వడం తప్పితే అభివృద్ధి పథంలో పనులు ఏమాత్రం జరగడం లేదనే విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. పేపర్ మీదు ఉండే కాకి లెక్కలు చెప్పడం మాని ఫాస్ట్ ట్రాక్ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోండి. ఈ ఫాస్ట్ ట్రాక్ పనులను పూర్తి చేయడానికి మీరేదైనా టైమును పొడిగించారా? పొడిగిస్తే ఎప్పటివరకు పొడిగించారు? పొడిగించిన టైము లోపల నాన్ డెల్టా క్రింద సాగునీరు ఇచ్చే అవకాశం ఉందా? సోమశిల నుండి కండలేరు వరకు వరద ప్రవాహ కాలువ నిర్మాణం పూర్తి కావడానికి త్వరిత గతిన ఏర్పాట్లు చేస్తారా? లేదా? ఈ విషయాలన్నింటికీ సంబంధించి మంత్రిగారు పూర్తి వివరాలు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి మొట్టమొదటగా 1997-98 లో ఎఐబిపి క్రింద రూ. 193 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించి ఆర్థిక సహాయం పొందడం జరిగింది. తిరిగి మార్చి 2002 లో దీన్ని ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టు క్రింద చేర్చడం జరిగింది. రెండు వర్కింగ్ సీజన్స్‌లో పనులను పూర్తి చేయాలని, ఈ ప్రోగ్రాము క్రింద నూటికి నూరు శాతం లోను అసిస్టెన్స్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టుకు రూ. 120 కోట్ల మంజూరీ ఇచ్చింది. వాస్తవంగా ఈ ప్రాజెక్టు పనులను జూన్, 2003 నాటికి పూర్తి చేయవలసివుండె. కాని ల్యాండ్ అక్విజిషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర సమస్యల వల్ల 2003 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేదు. మొన్న కేంద్ర ప్రభుత్వంతో జరిగిన సమీక్షా సమావేశంలో ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఈ సోమశిల ప్రాజెక్టును జూన్, 2004 నాటికి పూర్తి చేసేలా అనుమతి పొందడం జరిగింది. ఈ 120 కోట్లతో ఈ ప్రాజెక్టు కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ తదితర పనులన్నింటినీ చేపట్టి జూన్, 2004 నాటికి పూర్తి చేస్తాం . ల్యాండ్ అక్విజిషన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా నెల్లూరు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్లు ల్యాండ్ అక్విజిషన్ పనులను వేగవంతం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నారు.

ఈ సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి కెనాల్స్ త్రవ్వినపుడు సాయిల్ సరిగా లేకపోవడంతో వర్షాలు వచ్చినపుడు లైనింగ్ పొడై కెనాల్స్ పూడిపుతున్న విషయాన్ని గమనించడం జరిగింది. ఆ లైనింగ్‌ను ఏవిధంగా సరిచేయాలో ఆలోచిస్తున్నాం . ఇక్కడ నేను ఏరకమైన కాకిలెక్కలు చెప్పడం లేదు. ఏఏ సంవత్సరంలో ఏఏ పనులు చేపట్టామో స్పష్టంగా అంకెలతో సహా చెప్పగలను. నార్త్ ఫీడర్ క్రింద, సౌత్ ఫీడర్ క్రింద ఎక్కడెక్కడ ఏఏ పనులు చేపట్టామనే విషయానికి సంబంధించిన వివరాలు, సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం . జూన్, 2004 నాటికి సోమశిల ప్రాజెక్టు కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్, ఇతర పనులు పూర్తి చేసి ప్రాజెక్టులో 78 టిఎంసిల నీటిని నిల్వ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం . అదే విధంగా ఈ ప్రాజెక్టు క్రింద ఉండే స్టెబిలైజ్డ్ ఆయకట్టుతోబాటు 1.39 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించవలసిన అవసరం ఉంది. వీటికి సాగునీరు అందించడానికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను జూన్, 2004నాటికి పూర్తి చేస్తామని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

## సామాజిక అడవుల పెంపుదల కార్యక్రమం

ప్రశ్న నెం . 10 (7626 కె)

సర్వశ్రీ జి. నగేష్ (బోథ్)- గౌరవనీయులైన అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో సామాజికి అటవీ పెంపకం కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, అడవుల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలేమిటి?

ఇ) సామాజిక అటవీ పెంపకం అభివృద్ధి కోసం ఎంత మొత్తం కేటాయించారు?

**అటవీ, పర్యావరణ శాఖ మంత్రి తరపున ఆర్ అండ్ బి శాఖ మంత్రి( శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ) అవునండీ
ఆ) జిల్లాల ప్రణాళిక, విస్తరణ డివిజన్లు ప్రజలకు పంపిణీ చేయడానికి రోడ్ల వెంబడి ఇతర సామాజిక భూములలో నాటడానికి నారు మొక్కలను పెంచుతున్నాయి. 2002-2003 సంవత్సరంలో సామాజిక అటవీ పెంపకం కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 9కోట్ల నారు మొక్కలను ఉపయోగించడమైంది.
ఇ) అటవీ శాఖ సామాజిక అటవీ పెంపకం కార్యక్రమం క్రింద జిల్లా స్థాయిలో ప్రణాళిక, విస్తరణ డివిజన్లకు నిధులను కేటాయించే స్థితిలో లేదు. సి అండ్ ఇ డివిజన్ల వారు మొక్కలను పెంచేందుకు కావలసిన నిధులను సంబంధిత జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా యంత్రాంగం /జిల్లా పరిషత్/పంచాయతీరాజ్ సంస్థలు జిల్లా కలెక్టర్ కేటాయిస్తున్నాయి.
ఉ. 9.50

శ్రీ జి. నగేష్: అధ్యక్షా, 2002-03వ సంవత్సరంలో సామాజిక అడవుల అభివృద్ధి పథకం ద్వారా దాదాపు రు. 9 కోట్ల మొక్కలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ బౌండరీస్, కమ్యూనిటీ ల్యాండ్స్‌లో రెయిజ్ చెయ్యడం జరిగిందని మంత్రిగారు అన్నారు. ఈ కమ్యూనిటీ ల్యాండ్స్‌లో ఎంత ఏరియాను కవర్ చేశారు? జిల్లా ప్లానింగ్ అండ్ ఎక్స్‌టెన్షన్ డివిజన్స్‌కు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ అదే విధంగా జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా ఈ డబ్బులను కేటాయిస్తామని మంత్రిగారు చెప్పారు. జిల్లాలవారీగా ఎంత డబ్బు కేటాయించారు? ముఖ్యంగా మా అదిలాబాదు జిల్లాకు సామాజిక అడవుల అభివృద్ధి పథకం క్రింద 2002-03వ సంవత్సరంలో ఎంత మొత్తం కేటాయించారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అదిలాబాదు జిల్లాకు రు. 199 లక్షలు కేటాయించడం జరిగింది. దానిని డిపార్ట్‌మెంట్ వారికి రిలీజ్ చెయ్యడం జరిగింది. మిగతా జిల్లాల వివరాలు గౌరవ సభ్యులకు అందచేస్తాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## మండల కేంద్రాలలో క్రీడాప్రాంగణాలను నెలకొల్పుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10 ఎ ( 8798-ఎ)

సర్వశ్రీ వి. వేణుగోపాల రెడ్డి(రాయదుర్గ్), ఎ. ప్రభాకర రెడ్డి (అల్లూరు)- గౌరవనీయులైన క్రీడల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) మండల ప్రధాన కార్యస్థాన స్థాయిలో ఒక క్రీడా స్టేడియంను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట నిజమేనా?
ఆ) అయితే, కావలిలో రెవిన్యూ డివిజనులో ప్రధాన కార్యస్థానంలో క్రీడల కోసం ఒక స్టేడియం నిర్మాణం నిమిత్తం శాప్ వద్ద ఏదేని ప్రతిపాదన పెండింగులో వున్నదా? దానిని ఎపుడు అనుమతిస్తారు?

**క్రీడలు, యువజన శాఖ మంత్రి ( శ్రీ పి. రాములు):**

Formatted

అ) అవునండీ

ఈ) కావలిలో క్రీడల కోసం ఒక స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టు నివేదిక శాప్‌కు అందింది. సదరు నివేదికలో కొన్ని లోపాలను గుర్తించడమయింది. అం దుచేత, వాటిని సరిదిద్దేందు కోసం నెల్లూరు జిల్లా కలెక్టరుకు త్రిప్పిపంపడమయింది.

పూర్తి రూపంలో ప్రాజెక్టు నివేదిక అందిన వెనువెంటనే ఈ పనులను పూర్తి చేయడానికి తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి. వేణుగోపాల రెడ్డిః క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ అభినందనీయము. మండల హెడ్ క్వార్టర్స్‌లో స్టేడియంలు కట్టడం చాలా మంచి విషయం. అయితే ఇక్కడ కడుతున్న వాటికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తున్నది? రెవెన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో కడుతున్న వాటికి ఎంత డబ్బు వెచ్చిస్తున్నారు? ఒక లక్ష జనాభా కలిగి, ఒక ఇంజనీరింగ్ కాలేజీ, 4 డిగ్రీ కాలేజీలు, 10 జూనియర్ కాలేజీలు, 50 స్కూల్స్ ఉన్న కావలిలో ఇంత వరకూ స్పోర్ట్స్ స్టేడియం కట్టడంలో ఆలస్యం చెయ్యడం చాలా బాధాకరం. రు. 1 కోటి 90 లక్షలతో ఒక ప్రొఫెషనల్‌తో ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయించి కలెక్టర్ ద్వారా శాప్‌కు ఇస్తే, సంవత్సరం తరువాత దానిలో డీవియేషన్స్ ఉన్నాయన్న పేరుతో రిజెక్ట్ చెయ్యడం చాలా విచారకరం. ఆ విషయంలో శాప్ అధికారిని కలిశాము. అప్పుడు చెప్పకుండా డీవియేషన్స్ ఉన్నాయని ఇప్పుడు అనడం కరెక్ట్ కాదు. రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ నిర్వహించనున్నది. ఈ విధంగా క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ఆసక్తి చూపుతున్న తరుణంలో దానికి విరుద్ధంగా శాప్ పని చెయ్యడం విచార కరం. రాష్ట్ర క్రీడల పట్ల అభివృద్ధి చేస్తున్న మంత్రిగారు కావలిలో స్పోర్ట్స్ స్టేడియంను త్వరలో మంజూరు చేయిస్తారా? ఎప్పటి లోగా చేస్తారు?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, డివిజనల్ హెడ్ క్వార్టర్స్, మండల హెడ్ క్వార్టర్స్‌లో స్టేడియంలు నిర్మాణం చెయ్యడం గవర్నమెంట్ పాలసీగా గతంలో ఎనౌన్స్ చేశారు? నెల్లూరు జిల్లా హెడ్ క్వార్టర్స్- నెల్లూరులో గల ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో 8 సంవత్సరాల క్రితమే ఇన్‌డోర్ స్టేడియం మెయిన్ కాంప్లెక్స్ రెడీ అయింది. రు. 40 లక్షలు ఇంకా కేటాయించే అవసరం ఉంటే, 8 సంవత్సరాలుగా రు. 40 లక్షలు లేక పని చెయ్యడం లేదు. ఆ డబ్బు ఎప్పటి లోగా మంజూరు చేస్తారు? అక్కడ కోచెస్ లేరు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్విప్‌మెంట్‌ను నెల్లూరు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఇంత వరకూ సప్లయ్ చెయ్యలేదు. ఈ నాడు మండల హెడ్ క్వార్టర్స్‌లో ఇస్తామన్న స్టేడియంలు మంజూరు చెయ్యవలసిన అవసరం ఉంది. పొదలకూరు, కావలి ముత్తుకూరు మండలాలలో స్టేడియంల నిర్మాణం కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్స్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ః ప్రశ్న కావలికి సంబంధించినది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః పొదలకూరుకు సంబంధించి ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇచ్చాను. ఏమయింది? గవర్నమెంట్ స్పోర్ట్స్ అథారిటీ వారికి పంపింది. స్పోర్ట్స్ అథారిటీ వారు పంపిన కన్సల్టెంట్ ప్రాజెక్ట్ రిపోర్ట్ గవర్నమెంట్‌కు ఇచ్చారు. స్పోర్ట్స్ అథారిటీకి ఇచ్చారు. ఆ రిపోర్ట్ ఏమయింది? ఒక సంవత్సరం అయినా బయటకు రాలేదు. మండల స్థాయిలో స్టేడియంల నిర్మాణానికి మేము ఇచ్చిన ప్రాజెక్ట్ రిపోర్ట్స్ ఏమయినాయి?

శ్రీమతి హైమవతీ దేవి, శోభ(శృంగవరపుకోట)ః అధ్యక్షా, చాలా సంతోషం. ఈ రాష్ట్రంలో స్పోర్ట్స్‌కు ఇస్తున్న ఇంపార్టెన్స్, అదే విధంగా నేషనల్ గేమ్స్‌ను చక్కగా కండక్ట్ చెయ్యడం సంతోషకరం. మండలానికి ఒక స్టేడియంను ఇవ్వాలని నిర్ణయించడం

చాలా సంతోషకరం. ఇంతకు ముందు స్టేడియంల నిర్మాణం కోసం కార్పస్ ఫండ్ కొంత కట్టాలని అన్నారు. మేము రిప్రజంట్ చేశాము. అరకు, ఎస్. కోట వంటి గిరిజన ప్రాంతాలలో అయితే ప్రొసీజర్ ఏమిటి? చెప్పాలి. ప్లెయిన్ ఏరియాలలో ఎంత కట్టాలి? గిరిజన ప్రాంతాలలో ఎంత కట్టాలి? ప్రపోజల్‌లో ఎంత ల్యాండ్ ఇవ్వాలని ఉంది?

శ్రీ పి. రాములుః అధ్యక్షా, గౌరవ సభ్యులు వేణుగోపాల రెడ్డిగారు అడిగారు. కావలి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో స్టేడియం నిర్మాణం కోసం రు. 1,90,000 అంచనాతో జిల్లా కలెక్టరు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు పంపారు. అందులో అవుట్ డోర్, ఇన్‌డోర్, పెవిలియన్ బిల్డింగ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, క్రికెట్, ఫుట్ బాల్, హకీ, వాలీబాల్ వంటి క్రీడలు నిర్వహించడానికి రిపోర్ట్ పంపారు. 5 ఎకరాల స్థలంకూడా అందుబాటులో ఉందని చెప్పారు. దానిని పరిశీలించి, రిపోర్ట్‌లో కొన్ని లోపాలున్నాయని సరిచేసి, పూర్తి స్థాయిలో పంపమని కోరడం జరిగింది. ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత కావలి రెవెన్యూ డివిజనులో కావలసినవి ఏమేమి నిర్మించాలి అనేది అన్నీ ఆలోచించి, తప్పనిసరిగా స్టేడియం నిర్మించడానికి తగిన చర్యలు తీసుకుంటాము. గౌరవ సభ్యులు రామనారాయణ రెడ్డిగారు చెప్పారు. ఇన్‌డోర్ స్టేడియం ఇప్పుడు నిర్మాణంలో ఉంది. గతంలో రు. 40 లక్షలు కేటాయించాము. మిగతా డబ్బు కూడా కేటాయించి అతి త్వరలో నెల్లూరు జిల్లాలో కూడా చేస్తాము. జిల్లా డి.డి.ఆర్.సి సమావేశంలో అధికారులతో చర్చించాము. తప్పకుండా దానిని కూడా తీసుకుంటాము. హైమవతీదేవిగారు అడిగారు. గిరిజన ప్రాంతాలలో స్టేడియంల నిర్మాణం కోసం కావలసిన ప్రయత్నం జరుగుతోంది. ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నుండి గిరిజన ప్రాంతాలలో స్టేడియంల నిర్మాణం కోసం డబ్బు మంజూరవుతుంది. గిరిజన ప్రాంతాలలో స్టేడియంల నిర్మాణం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోంది. క్రీడలను అభివృద్ధి చెయ్యడానికి పెద్దయెత్తున నిధులు కేటాయించి, ప్రోత్సహిస్తున్నామనే మాట తెలియచేస్తున్నాను.

## కామారెడ్డిలో సభార్డినేట్ కోర్టు ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.10-బి(8799-సి)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి(బాలకొండ), శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్), శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి)- గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) అన్ని డివిజినల్ హెడ్ క్వార్టర్స్‌లో సబార్డినేట్ కోర్టులు పని చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, కామారెడ్డి, దోమకొండ, ఎల్లారెడ్డి మండలాల ప్రజలు అనేకసార్లు విజ్ఞాపనలు చేసినప్పటికీ, కామారెడ్డి, నిజామాబాదులలో సబార్డినేట్ కోర్టును ఏర్పాటు చేయకపోవడానికి కారణాలేమిటి?

**న్యాయ,కోర్టుల శాఖ మంత్రి ( శ్రీ పి. చంద్రశేఖర్)ః**

అ) అవునండీ
ఆ)ప్రభుత్వం కామారెడ్డిలో సబార్డినేట్ కోర్టును ఏర్పాటు చేసే ప్రతిపాదనను చురుకుగా పరిశీలిస్తున్నది. ఈ విషయంలో అవసరమయ్యే ఉత్తర్వులను త్వరలో జారీ చేయడమవుతుంది.
ఉ.10.00

SRI K.R. SURESH REDDY: Madam Speaker, the Hon'ble Minister has said that it is under active consideration of the Government and necessary orders in this regard will be issued shortly. My question to the Government is that as Kamareddy is a major and highly populated area and also the surroundings of Kamareddy come under Medak, Nizamabad and part of Karimnagar the cases are high

in this area when they are going to take up this. I would appreciate if the Government would tell specifically when they would take up this.

శ్రీ సయ్యద్ యూసఫ్ అలీ(కామారెడ్డి):– మేడమ్ స్పీకర్ ఇంచుమించు రాష్ట్రంలో ఉన్న అన్ని డివిజన్ కేంద్రాలలో సబ్‌కోర్టు ఉంది. కామారెడ్డి నా స్వంత నియోజక వర్గం. కామారెడ్డి డివిజన్ హెడ్‌క్వార్టర్. గత 20 సంవత్సరాల నుంచి సబ్‌కోర్టు విషయంలో అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. గతంలో కూడా ఈ విషయాన్ని న్యాయశాఖా మాత్యులకు అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులకు పదే పదే చెప్పడం జరిగింది. మా జిల్లా శాసన సభ్యులు, మంత్రి మండవ వెంకటేశ్వర రావు గారు ఈ నెల 9 వ తేదీన ముఖ్యమంత్రి గారిని కలిశాము. వారు కామారెడ్డిలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. లాంగ్ పెండింగ్ సమస్య తీరుస్తున పరిస్థితిలో వారికి నా నియోజక వర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అది త్వరలోనే కార్య రూపం దాల్చాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్:– ఈ ప్రతిపాదన కామారెడ్డి ఎమ్ఎల్ఏ గారి ద్వారా తరువాత బార్ అసోసియేషన్ ద్వారా రావడం జరిగింది. హైకోర్టు వారు పరిశీలించి ఆమోదించడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా ఇస్తాము అన్నారు. త్వరలోనే ఇస్తారు.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:– కామారెడ్డి కోర్టు గురించి Justice delayed is justice denied అన్నారు. మంత్రి గారు అడ్వకేట్. వారికి తెలుసు.

MADAM SPEAKER: It is not the question.

SRI BOMMA VENKATESWAR: I am coming to the point. ఇప్పుడు ఉన్న ప్రభుత్వ ఆలోచనా విధానం Justice at the door-step of the common and poor man. కాని పాలసీ కూడా అట్లాగే ఉంది అన్నారు. కాని వీరు మాత్రం చేసేది నాకు తెలిసినంతవరకు దాదాపు రాష్ట్రంలో 100 రెవిన్యూ డివిజన్స్‌లో మున్సిఫ్ కోర్టు లేదు. దాదాపు 40, 50 డివిజన్స్‌లో సబ్‌కోర్టు లేదు. ఆ పరిస్థితులలో హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లుగా చేయడానికి లేదు అన్నారు.

మేడమ్ స్పీకర్:– స్పెసిఫిక్‌గా ప్రశ్నకు సంబంధించి అడగండి.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:– Please bear with me. హైకోర్టు రికమెండ్ చేసింది. ఫీజిబిలిటీ ఉంది. డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టు జడ్జి గారు కూడా రికమెండ్ చేశారు. ఆ జిస్ట్ చదువుతాను. ' Justice Venkatrama Reddy. W.P. No. 17072/99 - A.P. Civil Courts Act of 1972. Section 12 - Setting up of new courts. Government sanctioning of new courts in pursuance of recommendation made by the High Court about eight years back without ascertaining its latest views is not valid. When the High Court has recommended as many as 72 new courts including the one in question Government picking up some courts out of 72 courts without any rule or rhyme and without consideration and giving relevant grounds ...

MADAM SPEAKER: He has already given assurance.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:– ఇందులో రాజకీయం ఏమీ లేదు. న్యాయస్థానాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజా కోర్టుల పేరిట తీవ్రవాదులను అణచడానికి ––

శ్రీ పి. చంద్రశేఖర్:– కోర్టు ఇస్తాము అని చెప్పిన తరువాత అభ్యంతరం ఏమిటో అర్థం కావడం లేదు. కోర్టు ఇస్తాము అని చెప్పాను. త్వరలో ఇస్తాము. దానికి అభ్యంతరం ఏమిటి?

MADAM SPEAKER: Question-Hour is over. All the Papers are deemed to have been laid on Table of the House.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

Decisions of the B.A.C meeting held on 22.9.2003:

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 22nd September, 2003."

## ప్రకటన
## ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి

re: Panel of Chairmen.

MADAM SPEAKER: I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the 11th Session:

Dr. M.V. Krishna Rao
Smt. B. Sobha Nagi Reddy
Sri K. Jayaram
Sri R. Prakash Reddy
Sri D.S. Redya Naik
Dr. K. Lakshman

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 10.05 for Tea break.)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 10.35 గంటలకు ప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## ముఖ్యమంత్రి ప్రకటన

### ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదల గురించి తేదీ 20-9-03న కర్ణాటక ముఖ్యమంత్రి గారితో జరిగిన చర్చ గురించి

........

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయరు లోనికి వచ్చే నీటి ప్రవాహాల విషయంలో ప్రస్తుత సంవత్సరం రాష్ట్రానికి అనుకూలమైన సంవత్సరంగా వుంది. మామూలు సంవత్సరాలలో శ్రీశైలం రిజర్వాయరు లోకి జూలై, ఆగస్టు నెలల్లో చాలామటుకు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కొంతమటుకు నీరు వచ్చి చేరుతుంది. జూలై, ఆగస్టు నెలల్లో వచ్చి చేరే నీరు 300 నుండి 600 టియంసిల మేరకు వుంటుంది. ఈసంవత్సరం శ్రీశైలం రిజర్వాయరులో కృష్ణానదికి ఇదివరకెన్నడూ లేని విధంగా 75 టియంసిల నీరు మాత్రమే వచ్చింది. కృష్ణానది బేసిన్‌లో తక్కువ వర్షపాతం వల్ల ఈ విధంగా జరిగింది.

కృష్ణానదిలోకి తక్కువ నీరు రావడంవల్ల ఉత్పన్నమయ్యే సమస్యల గురించి 2003 సెప్టెంబర్ 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించడం జరిగింది. ఆల్మట్టి నుండి కొంత నీటిని సంవత్సరంలో మిగిలిన కాలానికి విడుదల చేయవలసిందిగా కర్ణాటక ప్రభుత్వాన్ని కోరాలని మంత్రిమండలి నిర్ణయించింది. వారి వివిధ రంగాల అవసరాలకు మించి ఆల్మట్టిలో కొంత మిగులు జలాలు వుండగలవని వారు ఆశించారు. ఆప్రకారంగా, ఆల్మట్టి రిజర్వాయరు నుండి 50 టియంసిల నీటిని విడుదల చేయవలసిందిగా కోరుతూ 2003 సెప్టెంబర్ 1వ తేదీన కర్ణాటక ముఖ్యమంత్రిగారికి నేను లేఖ వ్రాశాను. కృష్ణానది ఆయకట్టు ప్రాంతంలో నెలకొని వున్న క్లిష్ట పరిస్థితులను గురించి చర్చించడానికి 2.9.2003 తేదీన అఖిల పక్ష సమావేశాన్నికూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కర్ణాటక ముఖ్యమంత్రిగారు నా అభ్యర్థనకు స్పందించి, బెంగుళూరులో చర్చల కోసం ఆహ్వానించారు. నేను కర్ణాటక ముఖ్యమంత్రి గారిని బెంగుళూరులో సెప్టెంబర్ 20 వ తేదీన కలిసి, ఆయనతోను, అధికారులతోను చర్చలు జరిపాను. ఆల్మట్టి రిజర్వాయరు నుండి 50 టి.యం . సి. ల నీటిని విడుదల చేయాలనే అభ్యర్థనను పునరుద్ఘాటిస్తూ, త్రాగునీరు, సాగునీటి అవసరాల కోసం తుంగభద్ర రిజర్వాయరు నుండి 10 టియంసిల నీటిని విడుదల చేయవలసిందిగా కూడా నేను కోరాను.

కర్ణాటక ముఖ్యమంత్రిగారు ఈ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి , కర్ణాటక ప్రభుత్వం, ఎగువ కృష్ణా ప్రాజెక్టు ప్రాంతం క్రింద ఖరీఫ్ , రబీ పంటలు, త్రాగునీటి అవసరాలను పరిశీలించిన తరువాత, ఆల్మట్టి రిజర్వాయరు నుండి ఆంధ్రప్రదేశ్‌కు నీటిని విడుదల చేసే విషయాన్ని పరిశీలిస్తుందని తెలియజేశారు. అయితే, తుంగభద్ర నుండి నీటిని విడుదల

చేయడానికి అనేక యిబ్బందులు ఉన్నాయని వారుతెలియజేశారు. కర్ణాటక ప్రభుత్వం ధర చెల్లింపుపై తమకు సుమారు 200 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌ను కోరింది.

రిజర్వాయర్ల లోనికి తక్కువ నీరు రావడం మూలంగా జలవిద్యుత్ ఉత్పాదన తగ్గిపోయిన దృష్ట్యా, మన స్వంత యిబ్బందులు, విద్యుత్ కొరతను గూర్చి తెలియజేశాం . ఇరు రాష్ట్రాల అధికారుల ఉమ్మడి సమావేశంలో పై అంశాలన్నింటిని, నీటి పరిమాణాన్ని, విడుదల చేసే సమయాన్ని నిర్ధారించడమవుతుందని తుదిగా నిర్ణయించడమైనది. అధికారుల ఉమ్మడి సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఉ.10.40

## లఘుచర్చ
## రాజకీయాలలో నేరమయ చరిత్ర (కొనసాగింపు)

మేడమ్ స్పీకర్ : షార్ట్ డిసకషన్ ....కె.ఆర్.సురేష్‌రెడ్డి....

SRI K.R.SURESH REDDY: Madam Speaker, before I begin discussion on the subject........

శ్రీ వై. రామకృష్ణుడు : పాయింట్ ఆఫ్ సబ్మిషన్ .

మేడమ్ స్పీకర్ : ఏమిటి చెప్పండి.

SRI Y.RAMAKRISHNUDU: Point of submission, Madam. The criminalization of politics is indeed a very vast subject. ఓ.కే. వాళ్లు నోటీసు ఇచ్చారు, బిఎసి లో కూడ డిస్కస్ చేశాం . మీరు అలా చేశారు. మాకేమి అభ్యంతరం లేదు. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాలిటిక్స్‌లో క్రిమినలైజేషన్ చోటు చేసుకున్న సందర్భాలున్నాయి. ఇక నుండి అయినా పాలిటిక్స్‌ను ప్యూరిఫై చేసుకోవాలనే భాగంగా ఈ రోజ ఈ డిస్‌కషన్ చోటు చేసుకోవడం ఒక మంచి ఇనీషియేటివ్‌గా కనిపిస్తున్నది. ఇటువంటి సందర్భంలో ఇక్కడ డిబేట్ జరగబోతున్నది. కాబట్టి క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయిన వారేవరైనా ఈ హౌజ్‌లో ఉండి, వారు డిబేట్‌లో పాల్గొంటే మాత్రం డిస్‌కషన్‌కు శాంక్టిటీ ఉండదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వనాలు )

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

Since this is my submission I am putting forth. I am not making any allegation.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి): అధ్యక్షా ..... అధ్యక్షా .....

SRI Y.RAMAKRISHNUDU: This is my submission. It is left to the Hon'ble Speaker's discretion. ఎందుకంటే ఈ రోజు ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. మామూలు ఇష్యూస్ కంటే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ మీద ఏమి మాట్లాడుతారో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎవరు మాట్లాడుతారు అని కూడ ఎదురు చూస్తున్నారు. కాబట్టి క్రిమినల్

యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయిన వారు డిబేట్‌లో పాల్గొంటే డిస్కషన్‌కు శాంక్టిటీ ఉండదు. ప్రజలు కూడ మనల్ని నమ్మే పరిస్థితి ఉండదు. ప్రజలకు కూడ మనం ఒక మంచి మెసేజ్ తీసుకొనిపోవలసి ఉంది. పేపర్లో కొన్ని విషయాలు వచ్చాయి. అదే విధంగా క్రిమినల్ చరిత్ర కల్గిన వారు కొంత మంది ఇక్కడ ఉన్నారు. ఆ పార్టీ వాళ్లు నోటీసు ఇచ్చారు, మేము కూడ ఇచ్చాం. దాదాపు 35, 36 మంది మెంబర్స్ ఇచ్చారు మనకు ఇన్‌ఫర్మేషన్ ఇచ్చినంతవరకు . ప్రజలు కూడ అనుకుంటున్నారు. మనకు తెలియకపోయినా, పబ్లిక్ తెలుసు ఎవరికి క్రిమినల్ చరిత్ర ఉంది, ఎవరు ఫ్యాక్షనల్ వయలెన్స్‌లో ఇన్‌వాల్వ్ అయిందీ ప్రజలకు తెలుసు. కాబట్టి అటువంటి వారు మాట్లాడకుండా ఉంటే ఈ యొక్క డిబేట్‌కు శాంక్టిటీ ఉంటుంది. అప్పుడే మనం ప్రజలకు ఒక మంచి మెసేజ్‌ను పంపించినవాళ్లమవుతాం . కాబట్టి దయచేసి మీరు దీని మీద ఒక రూలింగ్ ఇస్తే బాగుంటుంది అధ్యక్షా.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, మీరు చెప్పినట్లుగా నడుచుకోవడానికి మాకేమి అభ్యంతరం లేదు. అయితే వారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది ఎవరెవరు క్రిమినల్ యాక్టివిటీస్‌లో పాల్గొన్నది. పోలీసుల దగ్గర ఉంటుంది. కాబట్టి అట్టి క్రిమినల్ చరిత్ర ఉన్న వాళ్ల పేర్లు చెప్పి వాళ్లు మాట్లాడవద్దని చెప్పండి . Let him announce the names. ఎవరెవరు ఉన్నారో మాకు తెలియదు కదా !

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, through you I want to bring a small matter to the notice of this House on the subject. Please go through page 323 of Kaul and Shadher. There is a report of Committee on Privileges on ethics related matters... It is in the footnote. “The Committee were of the view that as stakes are high at all elections to Legislatures the determination or rather desperation of the candidates as well as the political parties sponsoring their candidates has of late leld to electoral malpractices as for instance misuse of money power during elections and criminalization of politics. Such a state of affairs tends to negate the very credibility of democratic institutions which hinges by and large upon free and fair elections to the Legislatures.”

We also have a rule whererby people who have personal or pecuniary interest in any particular manner are supposed not to exercise any of the rights given in the legislature, i.e., right to discuss or right to vote etc., Here the question is criminalization of politics. When politics sought to be criminalized by a few people and if they talk of criminalization of politics then it becomes a mockery of the debate. Therefore, those who have criminal record should have automaticaly withdrawn by themselves. If they do not do that, in the interest of healthy and democratic practices they have to be debarred from participating in the debate on criminalization of politics. This is my submission to the House through you, Madam.

డా.ఎం .వి. మైసూరా రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఆ క్రింది రెండు లైన్లు చదవలేదు. ”The Committee, therefore, accordingly touched upon this aspect and came up with certain recommendations on electoral expenses, criminalization of politics and the anti-defection law.” మరి ముఖ్యమంత్రిగారే స్వయంగా మా పార్టీలో ఉన్న ఎం.ఎల్.ఏ.ను తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకున్నారు. కాబట్టి వారు కూడ చర్చలో పాల్గొనకూడదు కదా ! ముఖ్యమంత్రిగారే చేర్చుకున్నారు.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి (రామన్నపేట్): అధ్యక్షా, ఇదంతా చూస్తుంటే, ఏదో కుమ్మక్కు అయినట్లుగా ఉంది వ్యవహారం చూస్తుంటే. లేకపోతే స్టాంపుల కుంభకోణాన్ని వదిలిపెట్టి, ఈ క్రిమినలైజేషన్ ఇన్ పాలిటిక్స్‌ను తీసుకుని వచ్చి నువ్వు దీని మీద మాట్లాడు, నేను దీని మీద మాట్లాడుతాను అనే ఒప్పందం జరుగుతుందా? ఎంతో సీరియస్ ఇష్యూ అయిన స్టాంపుల కుంభకోణాన్ని వదిలిపెట్టి జనరల్‌గా చర్చ జరగడం ఏమిటి? క్రిమినలైజేషన్ గురించి తరువాత అయినా డిస్కస్ చేసుకోవచ్చు. ఇప్పుడు స్టాంపుల కుంభకోణం కొత్తగా వచ్చింది. దాని మీద డిస్కస్ అలౌ చేయండి. లేకపోతే ప్రజలు మనల్ని మిస్ అండర్‌స్టాండింగ్ చేసుకునే ప్రమాదం ఉంది. కృష్ణయాదవ్‌తోబాటు ఇంకా ఎంతో మంది బయటకు రావలసి ఉంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, నిన్న మీ ఛాంబర్స్‌లో డిస్కస్ చేయడం అయింది. మేము చాల స్పష్టంగా నిన్ననే చెప్పాం . స్పెసిఫిక్ ఇష్యూ గురించి నోటీసు ఇస్తే, గవర్నమెంట్ కూడ తన స్టాండ్ ఏమిటో చెపుతుంది. స్టాంపుల కుంభకోణం విషయంలో గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో కూడ తెలుసుకోవాలి. రాష్ట్ర ప్రజానీకానికి కూడ తెలియాలి ఈ విషయంలో ఏమి జరిగింది, దీని బ్యాక్ గ్రౌండ్ ఏమిటి, గవర్నమెంట్ ఎట్లా యాక్ట్ చేసింది చెప్పాలి. కాబట్టి నిన్న మేము మిమ్మల్ని రిక్వెస్టు చేశాం . స్పెసిఫిక్ ఇష్యూ మీద అడగదలచుకుంటే వాళ్లు అడగవచ్చు, మేము జవాబు చెప్పవలసి ఉంటే జవాబు చెపుతాం . అయితే నథింగ్ డూయింగ్ అంటూ వాళ్లే ఓవరాల్‌గా బ్రాడ్‌గా డిస్కషన్ కావాలని వాళ్ల సభ్యుల నుండే డిమాండ్ వచ్చింది. ఇది మేము చేసిన ప్రతిపాదన కాదు. పురుషోత్తమరెడ్డిగారు, మీ సభ్యుల నుండే వచ్చింది. వారి యొక్క ఉద్దేశ్యాలేమిటో నాకైతే తెలియదు. జరిగిన విషయాల్ని మీ దృష్టికి తీసుకొని రావాలని చెప్పి నేను ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి : మేడమ్ స్పీకర్ ......

(శ్రీ వై. రామకృష్ణుడు మాట్లాడేందుకు ప్రయత్నించారు )

అధ్యక్షా అని నేను అనేసరికే వారు లేస్తారు.

SRI Y.RAMAKRISHNUDU: I request the Hon'ble Speaker to give a ruling on this matter because..ఎంచేతంటే పబ్లిక్‌కు కూడ తెలియాలి.

SRI D.NAGENDER(Asifnagar): This is not necessary.

SRI Y.RAMAKRISHNUDU: I got every right to speak. I got every right to request the Hon'ble Speaker. You cannot interfere with my request. It is left to the Hon'ble Speaker.

SRI D.NAGENDER: You name them.

SRI Y.RAMAKRISHNUDU: Since it is announced, we are prepared to discuss. But I want to reiterate once again. పబ్లిక్ మైండ్స్‌కు మన యొక్క పర్‌ఫార్మెన్స్ కరెక్టుగా పోవాలి, ఎథికల్‌గా పోవాలనుకొన్నప్పుడు , క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇప్పుడు కాని, గతంలో కాని ఇన్‌వాల్వ్ అయిన వాళ్లు ఎవరైనా ఈ హౌజ్‌లో ఉంటే, కనీసం వారు వాలంటరీగా అయినా డిబేట్‌లో పార్టిసిపేట్ చేయకుండా ఉంటే బాగుంటుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, క్రిమినల్స్ ఎవరూ మాట్లాడకూడదనే మాట వారు చెపుతున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. కాని మీరు అధికారంలో ఉన్నారు. గవర్నమెంట్ మీ దగ్గర ఉంది. ఎవరెవరికి క్రిమినల్ చరిత్ర ఉందో మీ పోలీసు యంత్రాంగం దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. కాబట్టి ఎవరెవరికి క్రిమినల్ చరిత్ర ఉందో మొట్టమొదటగా మీరు పేర్లు చెప్పి, వారు మాట్లాడవద్దని చెప్పండి. అంతే కాని ఊరికే క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయిన వాళ్లు మాట్లాడవద్దని అంటే ఎట్లా? Every member has got a right to express his opinion.
**ఉ. 10.50**

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రజ్యోతి పత్రికలో నేర చరిత్రలకు సంబంధించి ఎమ్మెల్యేలు, ఎంపీల పేర్లు ఇచ్చారు. గతంలో లోక్‌సత్తా 40 మంది పైగా పేర్లు స్పెసిఫై చేసి 20 మంది కరడు గట్టిన అధికార పార్టీ పెద్దలను, 12 మంది

కాంగ్రెసు పార్టీ వారిని, 14 మంది తదితరులను పేర్కొన్నారు. ప్రభుత్వం మరి అప్పటి నుంచి కుంభకర్ణుడి నిద్రలో ఉందా? నేనడుగుతున్నాను, వారి మీద చర్య తీసుకుంటే బయట వారు ఏమైనా అడుగుతారా? ఏం చెబుతారో చెప్పండి. మీరు చర్య తీసుకుంటే బయట వారు ఏం చేస్తారో చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, ఇది విచిత్రంగా ఉంది. నిన్న బి.ఎ.సి.లో నోముల నర్సింహయ్య గారున్నారు. కుంభకర్ణుడి నిద్ర ఎవరు పోతున్నారో తేల్చడానికి ఇష్యూ బేస్డ్‌గా ఇవ్వమనండి. జవాబిస్తాము. చర్చిద్దాం. పెద్దలు పురుషోత్తమరెడ్డి గారు స్పష్టంగా చెప్పారు. అయినా కావాలని, కేసు బలహీనపడటానికి చూస్తున్నారని, కుమ్మక్కయినారని అంటున్నారు. మైసూరారెడ్డి గారు రూల్సు చెప్పారు. నిన్న తమ ఛాంబరులో నేను పట్టుబట్టాను. You can not make sweeping statements like this. " Criminilisation of Politics and Scams"... అసలు ఇష్యూని ఎవరు తప్పు దోవ పట్టిస్తున్నారు? ఎవరు మరుగున పెడుతున్నారు? ప్రభుత్వానికి సమాధానం చెప్పే పరిస్థితి లేకుండా చేస్తున్నారు.

**( ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)**

దయచేసి, ఇష్యూ బేస్డ్‌గా రండి. ప్రజలను వేధిస్తున్నది స్టాంపుల స్కాండల్ కొన్ని వేలకోట్ల రూపాయలకు సంబంధించింది. మహారాష్ట్ర ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం కాంగ్రెసు పార్టీ పాలనలో ఉన్నాయి. కాంగ్రెసు చరిత్రలు బయట పడతాయని డైల్యూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నిన్న బి.ఎ.సి.లో దివాకరరెడ్డి గారు, ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డి గారు ఉన్నారు. ఈనాడు మాట్లాడుతున్నారు. కుంభకోణం అని, కుమ్మక్కు అయ్యారని తప్పుదోవ పట్టడానికి, డైల్యూట్ చేయడానికి చూస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇప్పటికైనా స్పెసిఫిక్‌గా నోటీసు ఇవ్వండి. We are prepared for discussion.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, it is a good beginning. అన్ని రాజకీయ పార్టీలు తమకు నోటీసులు ఇచ్చి ఉంటారు. ఎవరి పేర్లు మెన్షన్ చేశారో. ఏ రాజకీయ పార్టీ అయినా కానివ్వండి... those people who have named in the notices should be debarred from speaking on this issue. That would act as a good beginning.

మేడమ్ స్పీకర్ : నోటీసు వచ్చిందనుకోండి.

శ్రీ కె.అర్. సురేష్ రెడ్డి : థేంక్యూ అధ్యక్షా. నేను అధ్యక్షా అని ఒక్క మాటతో మొదలు పెట్టగానే నలుగురు మంత్రులు లేచి, ఈ చర్చ ఏ విధంగా నడవాలో, ఏం అంశంపై చర్చించాలో చాలా వివరంగా చెప్పడం మొదలైంది.

**( శ్రీ యు. పురుషోత్తమరెడ్డి నుంచి అంతరాయం)**

అధ్యక్షా, వారు మా సీనియర్ సభ్యులు. వారికీ ఆవేదన ఉంది. సుమారు 40-45 సంవత్సరాల నుంచి ఈ దేశ, రాష్ట్ర రాజకీయాలలో వారికున్న అనుభవం దృష్ట్యా ఈ రోజు జరుగుతున్న వాస్తవ పరిస్థితిని బాధతో వ్యక్తం చేస్తున్నారు.

**(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)**

అధ్యక్షా, నా మాటలు మొదలు కాగానే, ఇది చూస్తూ వుంటే, I feel like pigeon in front of wolves.

First of all, I would like to thank the Hon'ble Chief Minister for taking his precious time to visit Karnataka State and speak to the Hon'ble Chief Minister there. Madam Speaker, this issue is a burning issue concerning all corners of the State for the last few weeks. The very reason as to why the Congress Party has brought forward the Adjournment Motion is very clear. The issue of "Criminilisation of Politics and Scams" was raised with a specific reference to Stamps Scam, keeping in view the ramifications of the whole issue. The whole issue needs to be debated in the larger context, because we have seen that when once this issue came out, it not only shook the State of Andhra Pradesh but also the entire country. Madam Speaker, it is not merely a scam but looks like a conspiracy meant to weaken this great country of ours. It clearly exposes the nexus among the under world, criminals, politicians and officials, who are bent upon crippling our economy and also established the ISI links.

Madam Speaker, for the last few years the world has been witnessing terrorist activities of magnitude which have shaken all of us. In fact, they have shaken so much that we have debated and passed condolence motions on incidents which have happened elsewhere in the world. Now, when we look at such terrorist acts, we also come to know about certain harsh facts, that is, just a few individuals can not do terrorist activities. How the funding was made to such activities and from which part of the world such funding is being extended, should also be taken into consideration. Madam Speaker, when we see all these things, we will certainly come to a conclusion that a clear nexus has been established among unwanted elements in the society. The issues which we are going to discuss, are in fact, raised by Congress Party many a time. Madam Speaker,the Congress Party has been talking about for the last few years about various scams which have rocked the State and which have affected the common man in the rural areas. Madam Speaker, whenever we notice a scam, another scam is surfacing with vengeance which was found to be bigger than the previous one, whose magnitude is greater in terms of involvement and in terms of money involved. When people read these scams through TVs, through newspapers etc., they are witnessing them hopelessly and helplessly. Indeed I am regret to say that these are very sad for Indian democracy.

Madam Speaker, all of us have some background with the previous past which in turn is associated with Indian Freedom Movement. Here, I would like to state a few lines from the famous statement made by Panditji, under the caption "Tryst with Destiny". I find those sentences more relevant now, that is why, I am quoting those sentences. He said " Long years ago, we made a tryst with destiny and now the time comes when we can redeem our pledge not wholly or in a full measure, but very substantially. At the stroke of midnight hour when the world sleeps, India will awake to life and freedom. A moment comes, it comes rarely in history when we step out from the old to the new, when an age comes, when a sole of nation which was long been suppressed find utterances. It is evident on this stroke of moment we have to pledge of dedication to the service of India and the people and to the large part of humanity."

While taking a pledge Panditji also went on record and said " Freedom brings responsibility. The responsibility rests upon this Assembly ..." He was quoting about the Constituent Assembly in this particular context. He was talking about people's representatives who in future are coming in for the service of the people. But unfortunately, Madam Speaker what we see today and what the people are facing is a sad state of affairs.

Madam Speaker, if the Hon'ble Chief Minister looks back, he can find lot of empty benches, because some of our colleagues are missing. They are missing because they have fallen to terrorism.

**ఉ 11.00**

ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఒకసారి వెనక్కు తిరిగి చూస్తే చాలా సీట్లు ఖాళీగా కనిపిస్తాయి . దీనికి కారణం మన తోటి సభ్యులు తీవ్రవాదానికి గురి కావడమే . We need to salute those people and we also appreciate the agony and pain, which their families have went through. We have also to see while some of our Legislators have lost to terror while some others are missing because of terrorizing. Because of terrorizing, they have not to be seen here and the case of Mr. Krishna Yadav is not an isolated one in

this direction. Today the whole world has shaken up and the State of Andhra Pradesh is not isolated in this. Madam Speaker, Krishna Yadav's case exposes as to how much deep rooted was the nexus between politicians and criminals is. It also exposes the food chain involved . As was rightly pointed out, that the word food chain means the people involved in looting. Madam Speaker, it also exposes as to how the criminals have penetrated into the political hierarchy and it also exposes as to how a law-enforcing agency was throttled from brining facts into life. It also exposes the corrupt Government and delinquent ministers. It exposes as to how international gangsters have penetrated into our administration and are trying to weaken the structure. It also exposes the truths about Mr. Naidu, who was considered to be Mr. Clean and his party men as disciplined uncorrupt lot. Madam Speaker, it also exposes the hollowness of smart governance and shallowness of good governance. The image of TDP has gone with this scam. Its real stand has been exposed.

Madam Speaker, I myself has been a Member of this august House for the past 14 to 15 years, having been participated in many debates and read many editorials. Madam, I am not talking about the front-page news, not even 2nd or 3rd page news. I am talking about the editorials. They have exclusively dealt with this scam. We have never seen in the annals of history of Andhra Pradesh Legislative Assembly that so much has been written about written about an incident or scam. Madam Speaker, the Government has been taken to task in all these editorials. Now, we have to see as to what is going to be the Government's reaction. They have suspended and expelled Mr. Krishna Yadav. They say that they have taken a prompt action. Madam Speaker, but the magnitude of the scam was much higher. We feel today that Mr. Krishna Yadav has become Bakhreed ka Bakra. ఉన్న పాపాలన్నీ కృ ష్ణాయాదవ్ మీదుగా తీసివేద్దాము, లేకపోతే మనం బయటపడతాము అనే భయం ఈరోజు ప్రజలలో వస్తున్నది . ......

Madam Speaker, Mr. Krishna Yadav will be given punishment as per the law of the land. Nobody can be spared. But something more is deep rooted. Many questions remain unanswered in this scam. When we look at the whole chronology of events, which took place ... of course, our opinion is based on the newspaper cuttings, which we have seen. On August 5, 1999 the Begum Bazar case has been booked. On 12th, 28 persons who were accused in this case were arrested and again on August 13, Mr. Abdul Kareem Telgi and 18 others were arrested. I would request the Hon'ble Home Minister through you, to correct me if my chronology of events goes wrong. We also came to know that along with Telgi and others, the police have caught hold of a printing machine which used to print these stamps. Mr. Telgi has revealed that it was Ashish Chakravari who has given him that machine. Therefore, within a span of 13 days, an excellent policing was done with regard to this case. ఒకరోజు కంప్లయింట్ ఇస్తే 8 రోజులలో సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్నారు అని చెబుతున్నాను. But the real drama started after that. Madam Speker, within a span of one week, 40 people have been arrested. The lower rung police officers have done an excellent job. But the drama stared after August 15 onwards. When Mr. Telgi was taken to Mumbai and Kokatta for further clues, a drama was enacted and Telgi was released on bail. Madam Speaker, that is where our suspicion lies.

ఈరోజు గ్రామాలలో నాలుగు సార్లు అల్లరి జరిగితే, ఆయనపైన శిక్ష గట్టిగా ఉంటే భయం ఉంటుందని, పోలీసులు ఆయనపై నార్కొటిక్ వంటి కేసులు పెట్టి బెయిలు రాకుండా చూస్తుంటారు . చిన్నవాళ్లపైన పెద్ద కేసులు పెట్టి బెయిలు రాకుండా చూస్తుంటారు . But when such a big criminal activity takes place, what was the sections that were used against him. These are the points which contribute to suspicion. While Telgi gets away taking the bail, we also hear that Mr. Ashish Chakravarthi got absconded. Madam Speaker, I do not know as to what has been transpired or has been transacted in Kolkota in between Telgi and others, which made the whole operation so easy that these people will get away. What we feel today is that senior officers were involved in this whole scam. We are convinced about this. Madam Speaker, this incident took place in August, just two or three months before the elections. ఎన్నికలు మూడు నాలుగు మాసాల ముందు ఇది బయటపడింది కాబట్టి మీరు మీ రాబోయే ఎన్నికల్లో వీళ్ల నుండి డబ్బులు తీసుకోవడానికి, వాటిని

ఎన్నికల్లో ఉపయోగించుకోడానికి చిన్న చిన్న సెక్షన్లు పెట్టి ఇంత పెద్ద క్రిమినల్స్‌ను వదిలివేస్తున్నారు అనే అనుమానాలు వస్తున్నాయి అధ్యక్షా .

( ఇంటరప్షన్స్ )

శ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం) : అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు ఇన్ని విషయాలు చెబుతున్నారు . ఇది ఎక్కడ పుట్టింది, ఎక్కడ పెరిగింది, ఏ ఏ రాష్ట్రాలలో ఎవరెవరికి సంబంధం ఉందో చెప్పకుండా, ఒకేచోటకు పరిమితం అయినట్లు, ఈ రాష్ట్రంలోనే జరిగినట్లు చెబుతున్నారు . ఆ వివరాలు కూడా చెప్పమనండి .

SRI K.R. SURESH REDDY : నేను ఏమి చెప్పాను అధ్యక్షా, ఆగష్టు 5 నుండి 13 వరకు మన రాష్ట్ర పోలీసులు బాగా పనిచేస్తున్నారు అని చెప్పాను . అది తప్పా ? 40 మందిని పట్టుకున్నారు అని చెప్పాను . ముంబాయి, కలకత్తా పోయి వచ్చిన తరువాత మన ఆంధ్రప్రదేశ్‌లో తెల్గి ద్వారా బయటపడ్డారు . కలకత్తాకు వెళ్లినప్పుడు ఆశిష్ పరారీ అయ్యారు .

ఉ.11.10

అది జరిగిన తరువాత రెండు నెలలకు ఎన్నికలు వచ్చాయి అనేటటువంటి అనుమానాలు ప్రజలలో కలుగుతున్నాయి. దానికి మీరు మీ క్లారిఫికేషన్‌లో జవాబు చెప్పండి. అధ్యక్షా, ఎలక్షన్స్ అయిపోయాయి. Once the elections are over....

(Interruptions)

On the one hand, they ask me to stick to the stands but when I stick to the stands there are interruptions. Kindly bear it. Like I said I feel like a pigeon in front of wolves.

December 17th -- My information says that immediately after the elections, the new government sworn in and the case is handed over to CBCID. The then Minister Mr. Krishna Yadav was very much in the cabinet.

April 28th -- When the issue goes to CBCID in December, it was a beginning of burial of the case We were told that on April 28th Mr.Ashish Chakravari surrendered in court and was sent to police remand, where he denied his involvement and then after that we do not know what happened to him. There is not much news about him.

బిఏసిలో ఏదైనా చర్చ జరిగిన తర్వాత తమరు అడ్మిట్ చేస్తామని చెప్పినపుడు సదరు ఇష్యూ మీద సంబంధిత సభ్యులు సభలో మాట్లాడతారు. బిఏసి లో నిర్ణయించిన దానిపై ఈవిధంగా చేయడం మంచి పద్ధతి కాదు.

MADAM SPEAKER: We have certain rules.

SRI K.VIDYADHER RAO: I am on a Point of Order?

MADAM SPEAKER: Yes, under what rule?

SRI K.VIDYADHER RAO: We are not against their talking of Criminalisation of Politics. Chandrasekhar Rao Garu is misleading the House. We are governed by certain Rules and Regulations. A notice is given by the Hon'ble Leader of the Opposition. When he makes allegations, it will have different implications. The person who has given notice can make allegations. We are not running away from giving a reply. He should know as a leader of the political party that we are bound by the Constitution. As per the Constitution, this House has to go by certain Rules and Regulations. We have to follow Parliamentary Practices. Let them come as per Parliamentary practices and we are prepared to answer. నిన్న జరిగిన బిఏసిలో నేరమయ రాజకీయాల గురించి చర్చించే విషయాన్ని ప్రస్తావిస్తే దాన్ని మీరు అడ్మిట్ చేశారు. గవర్నమెంటు తరపున దానికి రిప్లై ఇస్తామని కూడా మేము స్పష్టంగా చెప్పాం .

DR.M.V.MYSURA REDDY: I am on a Point of Order?

MADAM SPEAKER: Yes. Under what Rule?

DR.M.V.MYSURA REDDY: Under Rule 281 "No allegation of a defamatory or an incriminatory nature shall be made by a Member against any person, unless the Member has given intimation to the Speaker." Here the Hon'ble Member is quoting the fact. He is not telling anything. It is not an allegation

and it is not incriminatory in nature. ఇక్కడ అలిగేషన్ లేదు. ఇది డెఫమేటరీ కాదు, ఇంక్రిమినేటరి కాదు. మర్డర్ కేసులో ముద్దాయి అని మాత్రమే చెబుతున్నారు .

(INTERRUPTIONS)

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, నేను తమరి ద్వారా మనవి చేసేదొక్కటే. నిన్న తమరు క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అనే అంశాన్ని అడ్మిట్ చేశారు . ఒకసారి మీరు అడ్మిట్ చేసిన తర్వాత సదరు ఇష్యూలో డెఫమేటరీ ఏదైనా ఉంటే దాన్ని గురించి కూడా మాట్లాడవలసిందే. ఈ పాలిటిక్స్, రాజ్య యంత్రాంగంలో ఉండే పదవులకు సంబంధించిన అంశం గురించి మనం మాట్లాడుతున్నాం . అసలు మీరు అడ్మిట్ చేసిన తర్వాత It is no bar. What is this? అధ్యక్షా, ఇక్కడ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్ రామకృష్ణుడు గారనే విషయం మనకు తెలుసు . అయితే ఆయన లాగే అందరూ ఇంటర్‌ప్రిట్ చేస్తే ఎలా? వాటీజ్ ఇట్? ఇది పద్ధతెలా అవుతుంది?

శ్రీ పి. రామసుబ్బారెడ్డిః అధ్యక్షా, ఈరోజు క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి మాట్లాడుతున్నారు. గతంలో కూడా ఇదే సభలో దీనిమీద చర్చ జరిగింది. ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారు నోటీసు ఇవ్వడం, సురేష్‌రెడ్డిగారు దాని మీద మాట్లాడుతూ కేబినెట్‌లోని మంత్రే ముద్దాయిగా ఉన్నారని ప్రస్తావించడం చాలా బాధాకరం . గతంలో కూడా ఇదే అంశంపై చర్చ జరిగింది. ఈరోజు వారు మాట్లాడిన తీరును చూస్తే, పర్సనల్‌గా నాపేరును ప్రస్తావిస్తూ అనేక అలిగేషన్స్ చేయడం జరిగింది. ఈసభలో వారు ఆవిధంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం . గతంలో కూడా నేను చాలా సార్లు చెప్పాను. కాని విధిలేని పరిస్థితిలో ఈరోజు కూడా అదే విషయంపై చెప్పవలసి వస్తోంది. ప్రస్తుతం నా మీద పెట్టిన కేసు కోర్టులో ఉంది. దాని మీద ఏది మాట్లాడిన సబ్‌జుడీస్ అవుతుంది. కాని నాపేరు ప్రస్తావించారు కాబట్టి తప్పని పరిస్థితుల్లో నేను ఇప్పుడు కొన్ని వాస్తవాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ కేసు గురించి, క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి నేను ఒక్కటే తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

SRI K.R.SURESH REDDY: We are not going into the merits of the case. But how can he talk about it?

SRI ASADUDDIN OWAISI: What is this? It is not an allegation. It is a question of fact. Charges are pending against him. Is it an allegation? It is a question of fact. It is an open secret. Everybody knows about it. Then how can that be an allegation? Madam Speaker, how can you allow him? It is not an allegation. It is a question of fact. Is High Court wrong? What is this? What the High Court has said, is it an allegation? Has High Court made an allegation? What is this? Let Suresh Reddy continue. He has not made any allegations. Charges are pending against him. It is not an allegation.

శ్రీ నోముల నరసింహయ్యః హైకోర్టు చెప్పిన విషయాలు మీకు చెవిన పట్టవు. What the High Court said is correct.

SRI G.APPALA SURYANARAYANA:.You must also take note of the fact as to what has been said by the Chief Justice during the Judicial Officers' Conference. He has asked the High Court Judges not to comment unnecessarily.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః చీఫ్ జస్టిస్ ఏమి చెప్పారో మీరు తెలుసుకోవాలి కదా!

DR.Y.S.RAJASEKHARA REDDY: I am on a Point of Order?

మ.12.30

Dr.Y.S. RAJASEKHAR REDDY: I am on a Point of Order. What K.R. Suresh Reddy said is not an allegation of any nature.ఇది ఏ విధమైన ఎలిగేషన్ కాదు. What K.R. Suresh Reddy has said does not fall under the category of allegation. It is only stating a matter of fact. ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. Whether it is a fact or not that one Mr. P. Ramasubba Reddy, a Minister in the Cabinet is charged with murder case or not? Is it not a fact that whever the Court asks the Minister or as and when the Court calls the Minister to the Court కోర్టు వాయిదా వచ్చినప్పుడల్లా Is it not a fact that the Minister in the Cabinet goes to the Court and stands before the Magistrate with folded hands or not? Is it not a fact?

శ్రీ కాగిత వెంకట్రావ్: అధ్యక్షా , .........

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: మీ కంటే, మీ వాళ్ల కంటే చాలా మంచి ఇంగ్లీషు మాట్లాడతాను. నా గొంతు బాగలేదు. ఊరుకోవయ్యా పెద్ద మనిషి కూర్చో. కాగిత వెంకట్రావ్ నిన్ను అనకూడదు. నీకు ఉద్యోగం ఇచ్చిన మనిషిని అనాలి. కోర్టులో వాయిదా వచ్చినప్పుడల్లా Has he been charged or not? It is only a fact. అలాగే వారం, పది రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ మంత్రిగారిని గురించి వ్యాఖ్యానం చేసిన మాట వాస్తవమా కాదా? ఫ్యాక్ట్స్‌లోకి పోకుండా ఉండాలంటే ఎలా? దీని పైన రూలింగ్ ఇవ్వండి. ఈ ప్రత్యేక చార్జ్‌లో రామ సుబ్బారెడ్డి అల్టిమేట్‌గా ముద్దాయిగా కోర్టు ముందు ఉన్నాడు. ముద్దాయా, దోషా, నిర్దోషా? అనేది తేల్చవలసింది కోర్టు. ఏమైనా చెప్పాలంటే కోర్టులో చెప్పమనండి. Please give ruling.

(అంతరాయం)

ఒక విషయం కోర్టు ముందు ఉన్నప్పుడు దాని గురించి మాట్లాడడం సబ్‌జ్యుడిస్ అవుతుందా? కాదా? దీని గురించి రూలింగ్ ఇవ్వండి. ఊరికే ఎలిగేషన్ చేస్తున్నారా? అనే దాని గురించి రూలింగ్ ఇవ్వండి.

శ్రీ కె.విద్యాధరరావు: అధ్యక్షా, మిమ్ములను రూలింగ్ ఇవ్వమనడం చాలా విడ్డూరంగా ఉంది. గౌరవ సభ్యులు సబ్‌జ్యుడిస్ కేసు కోర్టులో ఉందని స్పష్టంగా చెప్పడం జరిగింది. కాని ఎలిగేషన్ చేసి సమాధానం చెప్పవద్దనడం బాగాలేదు. కడప జిల్లాలోని వాస్తవాలు బయట పెడతారని వీరికిభయంగా ఉందా? ఈనాడు You cannot make an allegation against a Member. You have to allow him to explain himself. మీకెంత అవకాశం ఉందో, వారికి అంతే అవకాశం ఉంది. 294 మందిలో ప్రతి ఒక్కరికి అవకాశం ఉంది. మన ఇష్టం వచ్చినట్టు అతనిని ముద్దాయి చేస్తాము. కాని అతనికి కనీసం చెప్పే అవకాశం ఇవ్వాలి. ఇదే విషయంపై ఎన్నిసార్లు చర్చించడం? కావాలని ఒక వ్యక్తిని కించపరచడం, పదే పదే సమాధానం చెప్పినా కూడా ఈ విషయం క్లోజ్ చేసినా ఇంకా ప్రస్తావించడం వారి నైతిక విలువలకే వదలి వేస్తున్నాను. Madam, he should be permitted to continue because you have allowed him to speak. Let him speak under Rule 284.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, ఇది క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్‌లో వారు మాట్లాడేటప్పుడు వాళ్ల యొక్క ముందు చరిత్ర, తరువాతి చరిత్ర చెప్పడం ముఖ్యం . హూ దే బిహేవ్ అనేది అందరికీ తెలుసు. రామసుబ్బారెడ్డి స్టూడెంట్‌గా ఉన్న రోజులలో కాంగ్రెసు ప్రభుత్వం అతని పేరును ఎఫ్ఐఆర్‌లో ఇరికించారు. ఆ కేసుకు సంబందించి జడ్జిమెంట్ రాకుండా చేయాలని ఈ కోర్టు కాదని, ఆ కోర్టు కాదని, మహబూబ్‌నగర్‌లో చేయకూడదని, హైదరాబాదులో చేయాలని అవతల వారిని

త్రిప్పుకుంటూ వచ్చారు. వాళ్ల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఇది ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వమే పలుకుబడి ఉపయోగించి మారుస్తుందని, తెలిసో, తెలియకో సత్యనారాయణ రాజుగారు చెబితే అది డిఫర్మేషన్ కేసు కోర్టులోకి వెళ్లింది. తరువాత ఆయన నేను మాట్లాడింది తప్పు అని అన్నారు. క్షమించమని కూడా అన్నారు. ఆ జడ్జిగారు ఇతను ఉన్నారా? క్యాబినెట్‌లో ఉన్నాడా? పీపుల్స్ రిప్రజంటేషన్ యాక్ట్‌లో కూడా ఈ విధంగా ఉంటే బాగుండేదేమో ఆలోచించడన్నారు. దాని పైన ఛీఫ్ జస్టిస్‌గారు జూబ్లీహాల్‌లో మాట్లాడుతూ జడ్జిలకు కూడా ఒక పరిధి ఉంటుందని, వారు ఇష్టం వచ్చినట్లుగా నోరు జారిమాట్లాడకూడదన్నారు. ఆ విషయం గురించి అన్ని పేపర్లలో వచ్చింది. అది చూసి కూడా ఆయన క్రిమినల్ అని మాట్లాడడం దురదృష్టకరం . రామసుబ్బారెడ్డి ఎంత క్రిమినలో, రాజశేఖర్ రెడ్డి ఎంత క్రిమినలో పబ్లిక్‌కు తెలుసు. ........................

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు(కడియం): ఆయన ఎంత క్రిమినలో చెప్పమనండి.

శ్రీ డి.నాగేందర్: రికార్డులలో నుండి తీసివేయండి. You please go through the records. What non-sense he is talking?

(అంతరాయం)

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో జరుగుతున్న చర్చ, ఏ మాత్రం సంబంధం లేకున్నా, అన్యాయంగా కేసులో ఇరికించబడినాను. రాష్ట్ర వ్యాప్తంగా జంట హత్యల కేసులో ముద్దాయిగా ప్రశ్నిస్తున్న..........

(అంతరాయం)

నేర రాజకీయాల గురించి మాట్లాడే వారు నేను చెప్పే విషయాలు వినాలి. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా నేను చెప్పే విషయాలు వినాలి. ఏ మాత్రం తప్పు చేసినా నేను రాజకీయాల గురించి తప్పుకుంటాను. నైతిక విలువలు లేని వారు రాజకీయాలలోకి రాకుండా ఉండాలంటే నేను చెప్పే విషయాలు వినాలి. నేర చరితులు రాకుండా ఉండాలంటే ఏ విధమైన పరిస్థితులున్నాయో..........అవన్నీ చర్చిస్తేనే కొన్ని వాస్తవాలు బయటికి వస్తాయి. ఆ విధంగా చర్చించిన తరువాత ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించండి. ఆ విధంగా సంబంధం లేకుండా పదమూడు సంవత్సరాల నుండి పేపర్లలో ఎక్కడ చూసినా ఆ వార్తలను చూడగానే, నేనెంత మనస్థాపం చెందుతున్నానో తెలియ చేస్తున్నాను. ఏ మాత్రం సంబంధ ఉన్నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. వాస్తవాలు తెలుసుకొని నాకు అవకాశం ఇచ్చారు. ఎమ్ఎల్ఏ పదవి నుండి , శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని మనవి చేస్తున్నాను.
మ.12.40

శ్రీ పి. రామసుబ్బారెడ్డి : 1990 సంవత్సరంలో జరిగిన ఈ హత్యకేసులోని వాస్తవాలు వినాలి.

(అంతరాయం)

1990వ సంవత్సరంలో ఈ కేసు జరిగిన రోజున నేను యాంటీ పాలిటిక్స్‌లో లేను. ఇంజనీరింగ్ పూర్తి చేసి గ్రామంలోనే వున్నాను. తరువాత ఆ గ్రామ సర్పంచిగా యునానిమస్‌గా ఎలెక్ట్ చేసుకోవడం జరిగింది. తరువాత కొన్ని కారణాల వలన హైదరాబాద్‌లో ఏదైనా కాంట్రాక్టు గాని, నా ప్రొఫెషన్‌కు సంబంధించిన జాబ్ చేసుకోవాలనే ఆలోచనతో ఇక్కడకు రావడం జరిగింది. 1990లో జరిగిన హత్యతో నాకు ఎటువంటి సంబంధం లేకపోయినా శివారెడ్డి కుటుంబ సభ్యునిగా, శివారెడ్డిగారిని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో నన్ను ఆ కేసులో తప్పుగా ఇరికించడం జరిగింది. ఆ రోజు తరువాత జరిగింది కూడా మీరు చూస్తే హైదరాబాదులో చాలా కాలం ఇక్కడే మా చిన్నాన్న శివారెడ్డి గారు ఎం .ఎల్.ఏగా వున్నప్పుడు హత్య జరిగితే శ్రీనగర్ కాలనీలో ఒక అపార్ట్‌మెంట్‌లోని ఇంటిలో నేను నా భార్యతో కలసి ఒంటరిగా వుండేవాళ్లము. ఏ మాత్రం కూడా నేను హత్య చేసినవాడినే అయితే, హత్యలో నిజంగా పాల్గొని వుంటే రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయాలు నాకు తెలుసు. ఈ రోజు నాయకులలో చాలామంది ఎంతో హంగామా పెట్టుకొని వారి ఆత్మరక్షణ కోసం జీపులు, వెపన్స్ పెట్టుకొని తిరుగుతున్నారు. హత్య జరిగిన తరువాత కూడా 1992 నుంచి 1993 వరకు నేను హైదరాబాద్‌లో ఒంటరిగా స్కూటర్ మీద పోతూ రియల్ ఎస్టేట్ బిజినెస్ స్టార్ట్ చేయాలని అనుకుంటున్నాను. నాకు ఏ మాత్రం సంబంధం వున్నా నేను ఒంటరిగా తిరగగలనా అని గౌరవసభ్యులను అడుగుతున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

హత్య జరిగిన తరువాత ఎఫ్.ఐ.ఆర్‌లో కాని, రిపోర్టులో కాని నా పేరు లేదు. రామక్రిష్ణారెడ్డి అనే పేరు వుంటే రాజకీయంగా దురుద్దేశంతో ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో దానిని కరెక్షన్ చేయడం జరిగింది. కోర్టులో కూడా పేపర్లు వున్నాయి. రామక్రిష్ణారెడ్డి అనే పేరు కరెక్షన్ చేసిన పేపర్లు కోర్టులో కూడా వున్నాయి. నేను చాలా కాలం హైదరాబాదులో వున్నా మా చిన్నాన్న శివారెడ్డిగారి హత్య జరిగిన తరువాతనే నేను ఆ ప్రాంతానికి పోవడం జరిగింది. అప్పటివరకు నేను ఒంటరిగా తిరుగుతున్నాను. హత్యలో పాల్గొంటే ఒంటరిగా తిరిగే పరిస్థితులు ఎక్కడా లేవు. ఈ రోజున ఆ కేసును చూస్తే 13 సంవత్సరముల క్రితం జరిగింది. 13 సంవత్సరములనుండి ఆ కేసు జరగకుండా దానికి ఎక్కడా అడ్డుపడలేదు. చట్టపరంగా వున్న అన్ని అవకాశాలను ఉపయోగించామన్నారు. అదే విధంగా ఆ కేసు మహబూబ్‌నగర్‌లో వుండడం జరిగింది. అక్కడి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల మీద అలగేషన్ పెట్టారు. వేరే జిల్లాలకు కేసును ట్రాన్స్‌ఫర్ చేయాలని వాళ్లే పెట్టుకున్నారు. అప్పుడే హైదరాబాదుకు కేసు మార్చడం జరిగింది. హైదరాబాదు కోర్టుకి కేసు మారిస్తే మరలా పి.పి.ల మీద అలిగేషన్ వేసినా, వారు స్పెషల్ పి.పి.లు అయినందువలన హైకోర్టులో స్టే తీసుకొని వచ్చి ఈ కేసు జరుగకుండా వున్నందువలన ఎంతకాలం పడుతుందో, ఎప్పుడు పూర్తి అవుతుందోనని బాధ పడుతున్నారు. ఈ కేసు జరిగినట్లయితే నాకు న్యాయం జరుగుతుందనే ఆలోచన వుంది. ఈ కేసు జరుగకుండా ఇప్పటికి 13 సంవత్సరములు అయింది. 1990లో జరిగిన ఈ కేసు ఇంకా ఎన్ని రోజులు జరుగుతుందో తెలియదు. 1994 సంవత్సరం ఎన్నికలలో దమ్మలవాడ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రజలు నన్ను ఎన్నుకోవడం జరిగింది. ఆ రోజున యన్.టి. రామారావుగారు నన్ను క్యాబినెట్‌లోనికి తీసుకొని ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ శాఖకు మినిష్టరుగా అవకాశం కల్పించారు. ఆ రోజు కూడా ఎక్కడా ఆరోపణలు లేకుండా దమ్మలవాడ నియోజకవర్గములో ఒక మంచి వాతావరణం వుండే దానికి కృషి చేయడం జరిగింది. తరువాత 1999వ సంవత్సరములో జరిగిన ఎన్నికలలో రెండవ పర్యాయం కూడా ఆ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఎన్ని ఇబ్బందులెదురైనా , ఎంతోమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు త్యాగాలు చేసి, చనిపోయినటువంటి పరిస్థితులలో కూడా నాకు మరలా ప్రజలకు సేవచేసుకొనే అవకాశమిచ్చారు. అన్యాయంగా దౌర్జన్యాలు జరుగుతున్న వాస్తవాలు, పరిస్థితులన్నీ ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. ప్రతిపక్ష నాయకుడి చుట్టూవున్న నాయకులందరికీ కూడా ఈ వాస్తవాలు తెలుసు. పక్క నియోజకవర్గాలైనటువంటి పులివెందుల, తాడిపత్రి, కోయిలకుంట మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గాలలో వున్న రాజకీయ నాయకులందరికీ ఈ వాస్తవాలు తెలుసు. 1999వ సంవత్సరంలో ఎన్నికలు జరిగినప్పుడు ప్రజలు నన్ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కేసులో అనవసరంగా నన్ను ఇరికించి 13 సంవత్సరముల నుండి నన్ను ఎంతో ఇబ్బంది పెడుతున్నారు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితులన్నీ కూడా ఒకసారి ఆలోచన చేస్తే 1999లో ప్రజలు తిరిగి నాకు అవకాశం ఇచ్చినప్పుడు ఎక్కడా అధికార దుర్వినియోగానికి గాని, అవినీతి, ఆరోపణలకు ఆస్కారం లేకుండా నా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. హత్య

జరిగినప్పుడు చనిపోయిన శంకరరెడ్డి గారు అప్పటికే 1979లో జరిగిన వేరే మర్డర్ కేసులో జీవితఖైదు మీద వుంటూ బెయిల్ మీద వచ్చిన వ్యక్తి .

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

శంకర రెడ్డి గారు 1979వ సంవత్సరంలో జరిగిన ఒక మర్డర్ కేసులో లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ శిక్షను అనుభవిస్తూ బెయిల్ మీద బయటకు వచ్చినప్పుడు చనిపోవడం జరిగింది. ఆయన చాలా కేసులలో వుండడం జరిగింది. నా మీద కంటెస్ట్ చేసిన నారాయణరెడ్డి అనే వ్యక్తిని 1983వ సంవత్సరంలో గూండా యాక్ట్ క్రింద కాంగ్రెస్ పార్టీ హయాంలో అరెస్ట్ చేసి సెంట్రల్ జైలుకు పంపించారు. నారాయణరెడ్డి సోదరులైన రామానుజరెడ్డి, మిగతా సోదరులు కూడా ఎన్నో కేసులలో రౌడీషీటర్లుగా వున్నారు. ఎన్నికల ముందు కూడా ఎన్నో హత్యలు చేశారు. ఎంతోమంది తెలుగుదేశం పార్టీ నాయకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ రోజు నేర రాజకీయాల గురించి మనం మాట్లాడుతున్నాము. నాకు దగ్గరి బంధువులు, నా భార్యకు చిన్నాన్న కొడుకులను, చాలా చిన్న వయస్సులో వున్న వారిని అర్ధరాత్రిపూట సుమారు 1.30 గంటలకు దారుణంగా వారిద్దరిని ఒకేసారి హత్య చేయడం జరిగింది. హత్య జరిగేటప్పుడు వారి భార్యలు అడ్డుపడగా వారిని కూడా హత్య చేయడం జరిగింది. ఆ గ్రామంలో ఎటువంటి కక్షలు లేవు. ఒకసారి ఆలోచన చేసి వాటిని ఖండించకపోయినట్లయితే ఆ నేర రాజకీయాలు మాపుకావు. దీనిని అన్ని పార్టీల వారు ఖండించాలి. కర్నాటకలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌ను చదువుతున్న ఆ గ్రామస్థుడు, ఆ గ్రామంలో జరిగిన హత్యలకు కలత చెంది ఆత్మహత్య చేసుకొని, నా మరణంతో అయినా రాజకీయ నాయకులలో మార్పు వస్తుందేమో అని చనిపోవడం జరిగింది. దీని గురించి పేపర్లలో కూడా ఆర్టికల్ వ్రాయడం జరిగింది. ఆత్మహత్య చేసుకొని చనిపోయేముందు ఒక లెటర్ వ్రాస్తే, దానిని కర్నాటక పోలీసులకు పంపడం జరిగింది. ఆ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకొని చనిపోయినా, జంట హత్యల కేసులో వారి దహనం కూడా జరగక ముందే, రక్తపు మరకలు కూడా ఆరకముందే ప్రతిపక్ష నాయకుడి సోదరుడు శ్రీ వివేకానందరెడ్డి గారు ముద్దాయిని తీసుకొని వచ్చినట్లు ఈ రోజు పేపర్లో రావడం జరిగింది. హత్యా రాజకీయాల గురించి మనం మాట్లాడుతున్నాము. మా బాధ అంతా హత్యా రాజకీయాలను ప్రోత్సహించే విధముగా అక్కడ జరిగినటువంటి కుట్రలో హత్య చేసిన తరువాత ముద్దాయిలు నేరుగా నారాయణరెడ్డి గారి వూరికి పోవడం, అక్కడి నుండి అందరూ కలసి ఉదయం నుండి సాయంత్రం వరకు పార్లమెంటు సభ్యుడితో వుండి దమ్మలవాడకు తీసుకొని వచ్చి నేరుగా పోలీసు కస్టడీలో హాజరుపెట్టి ఇంటరాగేషన్ సక్రమంగా జరగకుండా వుండేదానికి అడ్డుకున్న వ్యక్తులు.

మ.12.50

అధ్యక్షా, వాళ్లు పన్నినటువంటి కుట్ర బయటకి రాకుండా ఉండడానికి, ఇంటరాగేషన్ సక్రమంగా చేయకుండా ఉండడానికి అడ్డుకున్నటువంటి వ్యక్తుల మీద ఆరోపణలు చేస్తున్నారు. ఈ విధంగా, నేర రాజకీయ చరిత్ర ఎవరికి ఉందో అందరికీ తెలుసు. కడప జిల్లా గురించి నేను ఒకటి ఆలోచిస్తున్నాను. దుష్టశక్తుల లాంటి వ్యక్తులంతా ఎదురై హతమార్చిన రాజకీయాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు స్వయంగా హంతకులను హాజరు పెడితే ఖండించే ధైర్యం మీకు ఉందా అని మనవిచేస్తున్నాను. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఈ విధంగా చేస్తుంటే స్థానిక కాంగ్రెస్ నాయకులు అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి రాజశేఖర రెడ్డి గారు కాని, వారి కుటుంబ సభ్యులు కూడా హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుంటే ఈ విధంగా జరిగేటువంటి పరిస్థితులను ఖండించవలసినది పోయి అన్యాయకంగా ఉన్న నన్ను పట్టుకొని ఈ విధంగా మాట్లాడుతున్నారు. దమ్మలవాడ నియోజక వర్గంలో ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ విధంగా ఉన్నారు, ఎన్ని కేసులలో ఉన్నారు, వాళ్లు ఎంతోమంది తెలుగు దేశం నాయకులను పొట్టన పెట్టుకున్నారు. ఈ రోజు వాళ్ల ఆలోచన కూడా ఒక్కటే, ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కాబట్టి ప్రతి మండలంలో ఉన్న తెలుగు దేశం నాయకులను ఇద్దరు ముగ్గురుని హతమార్చాలనే ఆలోచనతో ఉన్నారు. ఇటీవల ముద్దునూరి

రమేష్ రెడ్డి గారి మీద బాంబులు వేసి, అటాక్ చేశారు. ప్రస్తుతం అతను సీరియస్ కండీషన్‌లో ఆస్పత్రిలో ఉన్నారు. ఈ విధంగా రాజకీయాలు జరుగుతున్నాయి. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నందుకు తప్పుపడితే విమర్శలు చేస్తున్నారు. కండ బలం, దౌర్జన్యబలం లేకుండా ఉన్న వారిపై హత్యా రాజకీయాలను ప్రోత్సహించే వ్యక్తులు కూడా తప్పుడు కేసులు బనాయించి ఈ విధంగా విమర్శిస్తుంటే బాధ కలుగుతుంది. ఈ రోజు ...........................

(ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, హత్యారాజకీయాల గురించి, నేర చరిత్ర గురించి మాట్లాడినటువంటి వాళ్లు వాస్తవాలను గురించి మాట్లాడకుండా, వాస్తవాలను గమనించకుండా ఉన్నారు. హత్య, నేర రాజకీయాలు పోవాలంటే వాస్తవాలు మాట్లాడి చర్చించాలి. ఈ రోజు తప్పకుండా చర్చించడానికి సిద్ధముగా ఉన్నాము. హత్యా రాజకీయాల గురించి కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడుతున్నారు, చాలా మంది తప్పులు చేసిన వాళ్లు కూడా వాళ్ల అవకాశం కొద్దీ డబ్బు బలంతో, కండ బలంతో కేసుల నుండి తప్పించుకుంటున్నారు. అదే విధంగా ఎంతో మంది అమాయకులు డబ్బు బలంతో బలైపోయారు. అంతమాత్రాన స్వార్థ రాజకీయాల కోసం .......................

(కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు )

SRI K.R.SURESH REDDY: Madam Speaker, it is a very unfortunate situation we are seeing here today. I never made any allegation. I just mentioned the facts. కొన్ని వాస్తవాలు, వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయా అని ప్రశ్న వేస్తే మీరంతా సబ్‌జూడీస్ ఉన్న మ్యాటర్ అంత ఇక్కడ చర్చకు తీసుకొచ్చారు. How can you allow that to be on record? Whatever he said has to be expunged. How can you allow that? If I have to reply, then I would need permission. How can you allow the subject to be deviated? అందుకే మేము చెప్పాము, ఈ క్రిమినలైజేషన్ ఆఫ్ క్యాబినెట్ వలన ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. They proved me right today. ఈరోజు నేను చెప్పింది ఖచ్చితంగా కరెక్ట్‌గా ప్రూవ్ చేస్తున్నారు. I mentioned that there are people who are alleged criminals and who are in the Cabinet. దీని వల్ల మీరు ఎటువంటి మెసేజ్ రాష్ట్ర ప్రజలకు ఇస్తారో అనేది నా ప్రశ్న. అధ్యక్షా, one of the reasons for today's debate is some Court's observations. We need to respect what the Court has said. I have nothing to allege against the concerned Minister. I am only placing the facts before the House. It is the Court which has to decide whether he is a murderer or not. But till the Court decides, is it fair on the part of the Hon'ble Chief Minister to allow such people to continue in the Cabinet? By such continuance in the Cabinet last five yearsలో జమ్మలమడుగులో 15 మంది కాంగ్రెస్ సభ్యుల హత్యలు జరిగాయి using facilities in the Cabinet. Today it is a very serious matter. Let us look at the Court's observation.

SRI Y. RAMAKRISHNUDU : Madam, I am on a point of order. ఒక మెంబర్ మీద అలిగేషన్స్ పెట్టిన తరువాత ఆ మెంబర్, రూల్ 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నప్పుడు మధ్యలో ఆపేసి ఇంకొక మెంబర్‌కి ఇవ్వడం సబబు కాదు. ఆ మెంబర్ ఏమి చెప్పాలనుకుంటున్నాడో వినాలి. ఆ మెంబర్ మీద రాజశేఖర రెడ్డి గారు, సురేష్ రెడ్డి గారు కావలసినటువంటి విధంగా వివిధ రకాలుగా ఆయనను ఇండైజ్ చేయడానికి ప్రయత్నించారు, అలగేషన్స్ రెయిజ్ చేశారు. అలగేషన్ కూడా as long as it is not proved in the Court, it is an allegation. అందుచేత అలగేషన్స్ ఎవరూ చేయడానికి లేదు. అవకాశం ఉంది కాబట్టి నోటిస్ ఇవ్వాలి నోటీస్ ఇవ్వలేదు, అయినప్పటికీ రామసుబ్బా రెడ్డి గారి నేమ్ రెఫర్

చేశారు. అదే విధంగా రాజశేఖర రెడ్డి గారు కూడా రామసుబ్బా రెడ్డి గారి నేమ్ రెఫర్ చేశారు. రామసుబ్బా రెడ్డి గారికి మీరు 284 క్రింద పర్మిషన్ ఇచ్చారు, ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ పూరి కాకుండా ఇంకొక మెంబర్‌కి ఇవ్వడం సబబు కాదు. Let him complete his personal explanation. Then, you can give to Sri Suresh Reddy.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరు గారు రూల్ 284ను కోట్ చేశారు. వారు కోట్ చేసి చెప్పినటువంటివి వాస్తవాలు. మనందరం ఇప్పుడు సభలో ఉన్నాము, సురేష్ రెడ్డి గారు he named. అంతవరకు కాదనడం లేదు, కాదనడానికి వీలు లేదు. కాని regarding that particular issue, he has not completed. After his completion ఇవ్వండి మీరు. అదేం పద్ధతి అండీ. మీరు మధ్యలో ఆపేసి మంత్రులకు అవకాశం ఇస్తున్నారు. It is not an allegation. It is a matter of fact.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నోముల నరసింహయ్య గారు చెప్పింది చాలా విచిత్రంగా ఉంది. వాస్తవాలన్నీ కూడా మేము మాట్లాడుతున్నాం అంటున్నారు కాని అవాస్తవాలు మాట్లాడే వాళ్లకు సపోర్ట్ చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రామసుబ్బా రెడ్డి గారు వాస్తవాలే మాట్లాడుతున్నారు. అందుచేత ఒక వేళ సురేష్ రెడ్డి గారు మాట్లాడాలనుకుంటే మాట్లాడమనండి, మాకేమి అభ్యంతరం లేదు. మాట్లాడిన తరువాత మాత్రం an opportunity should be given to Rama Subba Reddy Garu to react on whatever he says.

SRI K.R. SURESH REDDY: Madam Speaker, under rule 281 why we have asked for permission to name member is due to the fact that the Court has made an observation. I am not trying to make an allegation, Madam. We are talking about Court's observation.

మ. 1.00

The Court has been very clear in this particular instance. The Court has said that....Kindly permit me to read out the observations of the Court. "It has come to our notice that a Minister continues to be a member of the State Cabinet although he has been charged with the case of a murder. There is no provision in the Representation of People's Act or in the Constitution of India which disqualifies him to be a Minister. But at the same time such instances raise questions with regard to the working of democracy and democratic institutions. But these questions have essentially to be answered by the Representatives of the People through Parliament or State Legislatures which are high Constitutional institutions who reflect the peoples will at large. With these observations, the matter is closed."

When the Hon'ble Court made such an observation, don't you think it is our duty to come and raise this issue in this august House? My question before this august House is that I never said that Mr. so and so has murdered. We only said that he is an alleged murderer. He has been charge-sheeted. The charge-sheet is awaiting judgment. In the meanwhile he continues to be a Minister. Now on the one hand we are talking of morals and ethics and on the other we have a Minister who is alleged to have been a murderer where charge-sheet has been filed. Now the question here is tomorrow when the Court summons the Hon'ble Minister to the trialవారు ముద్దాయిగా ఎక్కడకు పోయి నిలబడతారు? అనుమానాలున్నాయి. అదే రోజు క్యాబినెట్ మీటింగ్ ఉంటే where will the Minister go? Will he go to the Cabinet or to Court? He has been summoned so many times. By continuing such a person in the Cabinet our allegation is that Cabinet is being criminalized. It is being used to continue with such activities which are affecting the people outside. By continuing him we feel that seventeen Congress people were killed in Jammalamadugu. That is our allegation.

( అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా,ఈ రోజు ఈ పరిస్థితి రావడానికి కారణాలు కూడా మొదటే నేను మనవి చేశాను. ఈ రోజు ఈ ప్రభుత్వంలో ఉన్న వారు వారి అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేసుకుని, ఈ కుంభకోణాలు కొనసాగిస్తున్నారనే విషయం ఇక్కడి చర్చ. స్టాంపుల కుంభకోణంతో ప్రారంభమయిన ఈ చర్చ we have to find out whether high people are involved in this ongoing rocket అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. While going into the case ఈ కేసులో చాలా ఇష్యూస్ ఉన్నాయి. but we will leave this matter to the Court to decide. I don't want to waste the time of the august House by quoting what all happened because the final judgment has to be given by Court. It is only a fact that he started the career as Sarpanch in 1988. In the earlier House when the discussion came up he said that he was a Sarpanch of the concerned Gram Panchayat. Even Hon'ble Chief Minister said that Mr.Ramasubba Reddy was a student in 1980. Now we have certain simple questions.

(Interruptions from Sri S.Chandramohan Reddy)

I am not yielding. I have not yet named the Hon'ble Minister.

SRI ASADUDDIN OWAISI: What about our chance, Madam? Are we not members of this House?

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః మేడమ్ స్పీకర్, ఒక క్లారిఫికేషన్ .....

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MADAM SPEAKER : What is your clarification?

SRI ASADUDDIN OWAISI: What about us, Madam?

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ అన్న దానికి. రామ సుబ్బారెడ్డిగారు మంత్రిగా కంటిన్యూ అయితే కోర్టుకు వెళ్లడానికి ఇబ్బంది అవుతుంది, కేసు వాయిదా పడినప్పుడు ఇబ్బంది ఆయన మంత్రిగా ఉంటే అనే కామెంట్ చేశారు. నేను అడుగుతున్నాను. వారి సి.ఎల్.పి నాయకులు రాజశేఖర రెడ్డిగారి మీద 24 కేసులంటే కాదు 26 అన్నారు, అవన్నీ ఎప్పటి నుంచీ ఉన్నాయి? ఆ తరువాత మంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు.24 కేసులున్న వారు మాత్రం అంత పెద్ద హోదాలో ఉండవచ్చు. అటువంటి వారిని నాయకునిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులకు రామ సుబ్బారెడ్డి గారి గురించి మాట్లాడే హక్కు ఉందా? రాజశేఖర రెడ్డిగారు కోర్టులకు వెళ్లలేదా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

ఒక నేషనల్ పార్టీ – లెజిస్లేచర్ పార్టీకి లీడర్‌గా వారు ఉండవచ్చు కానీ ఈయన మాత్రం ఒక మంత్రిగా ఉండరాదు. రాజశేఖర రెడ్డిగారికి ఒక న్యాయం, రామ సుబ్బారెడ్డిగారికి ఒక న్యాయమా? ఎథిక్స్, మోరల్స్ రాజకీయాలలో అందరికీ సమానంగా ఉండాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, చంద్రమోహన్ రెడ్డిగారు మాట్లాడిన దానికి చెప్పబోయే ముందు, ఇక్కడ జరుగుతున్నది ఏమిటో కూడా దయచేసి గమనించండి. మా ఖర్మ ఏమిటో కానీ మేము ఎప్పుడు ఏం మాట్లాడినా మీకు వినిపించనే

వినిపించదు. ఎంత సేపూ ఆ వైపునే చూస్తారు. అంతకు ముందు క్లారిఫికేషన్ కావాలని ఒవైసీ గారు, నోముల నర్సింహయ్య గారు, మా వాళ్లు అడిగారు. మేము క్లారిఫికేషన్ అంటే మీకు వినపడదు.

మేడమ్ స్పీకర్ః మీ వైపు చూశాను కనుకే మీకు ఇచ్చాను. చూడకపోతే ఎట్లా ఇస్తాను?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేము క్లారిఫికేషన్ అడిగితే మీకు వినపడనే వినపడదు. ఇదేమిటి? మేము ఈల్డ్ కాలేదు అని సురేష్ రెడ్డిగారు చెప్పారు. సురేష్ రెడ్డిగారి మాటలు వినిపించవు. అటు వైపే ఛాన్స్ ఇస్తారు. ఇది తప్పమ్మా. ప్రజాస్వామ్యం నాలుగు కాళ్ల మీద నిలబడాలి అంటే మీకు ప్రతిపక్షం వైపు చూపు ఉండాలి. నిన్న కూడా చేతులెత్తి నమస్కారం పెట్టి చెప్పాము. మీ చల్లని చూపు మాకు ఉండాలి. మీ చల్లని చూపు ఉండకపోతే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉండదు.

మేడమ్ స్పీకర్ః నేను చూశాను కనుకనే మీకు అవకాశం వచ్చింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇంత ముఖ్యమైన సమస్య జరుగుతుంటే, ఆయన ఈల్డ్ కాలేదు. ఎంత మంది మంత్రులు నిలబడినా క్లారిఫికేషన్ అంటే వారికి వెంటనే పర్మిషన్ ఇస్తారు. వారికి మైక్స్ వస్తాయి. మాకు మైకులు కట్ అవుతాయి. ఒవైసీగారు, నోముల నర్సింహయ్య గారు అడిగితే మైకులు రావు. ఇదెక్కడమ్మా? దీని మీద ఒక రూలింగ్ ఇవ్వండి.

(ఇంటరప్షన్)

దీని మీద రూలింగ్ ఇవ్వండి. క్లారిఫికేషన్ అని ఎప్పుడయినా మంత్రులు కానీ తెలుగు దేశం పార్టీ వారికి సంబంధించిన వారు కానీ ఎవరు లేచినా వారికి ఇస్తాము, ప్రతిపక్ష నాయకులు క్లారిఫికేషన్ అని లేస్తే వారికి అవకాశం ఇవ్వము ఈ హౌస్‌లో అని రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డిగారూ మీకు మైకు ఇచ్చానా? ఆ వైపే చూస్తే మీకు ఎట్లా ఇస్తాను చెప్పండి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః సమస్య ఏమంటే, ప్రజాస్వామ్యం నాలుగు కాళ్ల మీద నిలబడాలంటే, మీరు మా వైపు చల్లని చూపు చూడాలి. మీ చల్లని చూపు మా వైపు ఉండాలి. It is no doubt, మీరు స్పీకరుగా ఎన్నికయిన తరువాత తెలుగు దేశం పార్టీ సభ్యురాలిగానే కొనసాగుతున్నారు. We are aware of that. But still, ఆ ఛైర్‌లో కూర్చున్నంత సేపూ మా వైపు కూడా మీ చల్లని చూపు ఉండాలి. కొందరు స్పీకర్స్ ......

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

స్పీకర్‌గా ఎన్నికయిన రోజునే కొందరు స్పీకర్స్‌వారి పార్టీకి రాజీనామా చేసిన వారిని చూశాము. మీరు ఆ విధంగా చెయ్యలేదు. దాని గురించి నేను కామెంట్ చెయ్యడం లేదు. కానీ ప్రతిపక్షం మీద మీ చల్లని చూపు లేకపోతే చాలా కష్టం.

(ఇంటరప్షన్స్)

**ము.1.10**

శ్రీ కె. వెంకట్రావు:- ప్రతిపక్ష నాయకులు అన్న మాటలు విత్‌డ్రా చేసుకోవాలి. చైర్‌ని అగౌరవ పరచే విధంగా, కించపరచే విధంగా ఉన్నాయి. ఇది పద్ధతి కాదు.

(అంతరాయం)

శ్రీ ఆర్. వెంకటేశ్వర రావు:- ప్రతిపక్ష నాయకులు అన్న మాటలు విత్‌డ్రా చేసుకోవాలి.

(అంతరాయం)

శ్రీమతి కె. పుష్పలీల:- రాజశేఖర రెడ్డి గారు క్షమాపణ చెప్పాలి.

మేడమ్ స్పీకర్:- రాజశేఖర రెడ్డి గారూ ---

(అంతరాయం)

కూర్చోండి. తొందర ఎందుకు? వినండి. రాజశేఖర రెడ్డి గారూ, మీరు వారినో, వారు మిమ్ములనో అనుకుంటూ ఉంటే ఎలా ఈ సభను నిర్వహించే బాధ్యత స్పీకర్ పైన ఉంది. Everytime స్పీకర్ పైన మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం బాగా అలవాటైపోయింది. నేను తెలుగు దేశం అధ్యక్షురాలిని అన్నారు. It is not correct. For your information నేను స్పీకర్ అయిన తరువాత - ఎవరైనా సరే స్పీకర్ అయ్యే ముందు ఏదో ఒక పార్టీ నుంచి ఎన్నికలలో గెలవాలి. ఎన్నికలలో గెలిచిన తరువాత స్పీకర్ అయిన తరువాత ఆ పార్టీలో మెంబర్‌గా ఉన్నారా, లేదా అని తెలుసుకోవాలి. అప్పటి నుంచి ఇప్పటి వరకు నేను మెంబర్‌షిప్ తీసుకోలేదు. This is for your information. సురేష్‌రెడ్డి గారు మాట్లాడండి.

(అంతరాయం)

ప్లీజ్ - విత్‌డ్రా చేసుకోవాలా, లేదా అన్నది --

(అంతరాయం)

ప్లీజ్ లిజన్, మీరు వినండి. కూర్చోండి. విత్‌డ్రా చేసుకోవాలా, లేదా అన్నది వారి విజ్ఞతపైన ఆధారపడి ఉంటుంది. I cannot -- I called Suresh Reddy .

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు --

(అంతరాయం)

MADAM SPEAKER:- I will verify the records.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇప్పటికే సురేష్ రెడ్డి గారు ఇంచు మించు రెండున్నర గంటలు మాట్లాడారు. ఇంకా మాట్లాడేవారు చాలా మంది ఉన్నారు. దానికి రియాక్ట్ కావాలి. He has to limit his speech. Therefore, I would request him through you to close his speech. 1.30 కి మనం క్లోజ్ చేయాలనుకున్నాము. ఎందుచేతంటే మాట్లాడేవారు చాలామంది ఉన్నారు. ఈ ఇస్యూ ఒక్కరే మాట్లాడేది కాదు. సురేష్ రెడ్డి గారు రెండున్నర గంటలు మాట్లాడారు. ఇంకా రామసుబ్బారెడ్డి గారి 284 ఉంది.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, నేను రెండున్నర గంటలు మాట్లాడాను అన్నారు. ఈ చర్చలో ఒకసారి చూస్తే దీనిలో ఎన్నిసార్లు డైవర్ట్ చేశారో మెయిన్ సబ్జెక్ట్ డైవర్ట్ చేసే ప్రయత్నం ఏ విధంగా జరుగుతున్నదో మీరు దయచేసి గమనించండి. We are talking about morals and ethics. మోరల్స్ అండ్ ఎథిక్స్‌ను బేస్‌గా తీసుకుని .. I was forced to name a couple of Ministers. ఈ కేసు వివరాలలోకి పోవాలని నా ఉద్దేశ్యం కాదు. గత అనుభవాలు ఈ శాసన సభలో చూశాము. హైకోర్టు అబ్జర్వేషన్స్‌ను బట్టి ముఖ్యమంత్రులు రాజీనామా చేశారు. We have seen such high level morals. గతంలో చూశాము కాబట్టి అవన్నీ ఇప్పుడు డిటీరియొరేట్ అయిపోతున్నాయి. ఎందుకు అయిపోతున్నాయి , దీనికి కారణాలు ఏమిటి, మీరు దీనిని చర్చించుకోండి అని కోర్టు అబ్జర్వేషన్స్ చేస్తే ఈ చర్చ తీసుకున్నాము. I am only trying to plead before this august House.

ఈ రోజు ఒక ఎంప్లాయి, అదే మినిస్టర్ గారి ప్యూన్ ఏదైనా కరప్షన్ ఛార్జెస్‌పైన ఒకరోజు జైలుకు పోతే ఆయనను సర్వీసెస్ నుంచి టర్మినేట్ చేస్తారు. ఇటువంటి పరిస్థితులలో మీరు ఇంకా కొనసాగిస్తున్నారు. మీరు ఇంకా కొనసాగిస్తున్నారు అంటే ఒక కుట్ర, ఒక ప్లాన్ విధంగా కనిపిస్తున్నది అని మా అనుమానాలు. ఎందుకంటే ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు గత రెండు సంవత్సరాల నుంచి వారు తీసుకున్న నిర్ణయాలు ఒక్కసారి ఆలోచిస్తే చాలా స్కామ్స్ వచ్చాయి. దానిలో కొందరు బలి అయ్యారు. మంత్రి సుద్దాల దేవయ్య గారి మీద ఎలిగేషన్స్ వస్తే రాజీనామా చేసారు. నిజామాబాద్ జిల్లా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు స్టేషనరీ 2020 వరకు పర్చేజ్ చేశారని అంటే వారిని తీసి వేశారు. అధ్యక్షా, ఈ విధంగా...Why can not the same principle apply to all the Members of the Cabinet ?.అంటే ఇంటెన్షన్ ఏమిటి? వారిని ఏ విధంగా ఉపయోగించుకోవాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు? That is what I am trying to say.ఈ రోజు బి.సి క్లాస్ ఒక వీక్ ఉన్న వ్యక్తిని పక్కన పెట్టి ప్రతి ఎన్నికలలో, రాబోయే ఎన్నికలలో మీ పార్టీకి ఎవరైతే రిగ్గింగ్ చేస్తారో, మర్డర్స్ చేస్తారో, అటువంటి వారిని కొనసాగించే ప్రయత్నం ఇక్కడ జరుగుతున్నది అనే మాట మాట్లాడుతున్నాను. ఒకసారి సెన్సిటివిటీని అర్థం చేసుకుని .. the Government has to respond. Madam Speaker, I do not further go into this issue. Through you, I would like to request the Government to respect the Court's observations.ఇంత మొండిగా ఉండడం బాగాలేదు. ఈ సంప్రదాయం రాబోయే దినాలలో .... what the Chief Minister has done....ఎందుకంటే ఎ. పి . సి. ఎమ్ గారు మీరు దేశానికి ఆదర్శం అనే మాట చెప్పుకుంటున్నారు. అటువంటప్పుడు ఇంత ఘోరంగా ఉన్న దానిని , ఈ విధంగా కోర్టు అబ్జర్వ్ చేసింది. మీరు కోర్టును ఎదిరించే విధంగా చేస్తున్నారు. మాకు నిన్నటి వరకు ముఖ్యమంత్రి గారి ఆగ్రహానికి కేవలం కాంగ్రెస్ పార్టీనే బలి అయ్యేది అని ఉండేది. కానీ ఈ రోజు కాంగ్రెస్ పార్టీనే కాదు జుడిషియరీ పైన వారు పాస్ చేసిన కామెంట్స్ I personally feel that the Government is not in tune with the Court's observations. సరే మీరు జుడీషియర్ అకాడమీకి కొన్ని ఇంప్రూవ్‌మెంట్స్ చేస్తామని తెల్లారి వెళ్లారు. But, the court will not treat it as an apology...అన్నమాట కూడా నేను మీతో మనవి చేస్తున్నాను. ఈ రోజు జుడీషియరీ పైన మీ కామెంట్స్ ఇలా ఉంటే కాంగ్రెస్ వారిని రాజకీయం అంటున్నారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఎవరైతే ఉన్నారో వారు ఈ రోజు రాష్ట్ర ఖజానాను లెక్కలు వేసే, కాన్స్టిట్యూషనల్ ద్వారా వచ్చిన ఒక సంస్థ. What are your comments on that ? It is very unfortunate.మళ్లీ మీరు అక్కడ ఉన్నవారికి కంప్యూటర్ తెలియదు అనే విధంగా వారి పై ఒత్తిడి తెచ్చే విధంగా రాబోయే దినాలలో ...becarefull
అన్న విధంగా చెప్పడం it is very unfortunate అనే మాట మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ జుడీషియరీ మరియు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఈ మూడే కాదు. చివరకు ప్రెస్ వారిని కూడా వదల లేదు. We have seen the Chief Minister's angry with the media. That is really unparrell in his history. మీ మైండ్‌సెట్ ఎప్పుడూ ఇదే విధంగా ఉంది అని చెప్పడం ... that is unparell. ఇటువంటి ప్రవర్తన మేము ఎప్పుడూ చూడ లేదు అనే మాట గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారి బలంతో గాని అంతేకాకుండా, వారికి తెలిసో తెలియకో కాని ఈ రోజు జరుగుతున్న విషయాలను ఒకసారి చూడండి. డిస్ట్రిక్ట్ పేపర్స్ చూస్తే ఏ విధంగా మీరు అపోజిషన్ పార్టీని సప్రెస్ చేసే ప్రయత్నం చేస్తున్నారు? అనంతపురం విషయంలో చూస్తే, నిజంగా you have to come to the rescue of the Hon'ble Members. మా రఘువీరా రెడ్డిశాసనసభలో ప్రజాసమస్యల పైన స్పందిస్తూ ఉంటే, " మీకు కంఠం ఉంది, మాకు ఖడ్గం ఉంది " అని అధికార పక్ష శాసనసభ్యుడు అనంతపురం జిల్లాలో హెచ్చరించడం ఎంతవరకు న్యాయం? అలాగే ఈరోజు జె.సి.దివాకర రెడ్డి గారిని నీవు నీ నియోజక వర్గం వదిలి వెళ్తావా లేదా, వెళ్లకపోతే ఏ విధంగా ఫిజికల్‌గా పంపించాలో మాకు తెలుసు అన్న విధంగా థ్రెటెన్ చేస్తుంటే, ఈ రూలింగ్ పార్టీ మెంబర్స్ ... are misusing the authority.

**మ 1 . 20**

దీనికి మాకు ఎన్నో అనుమానాలు వస్తున్నాయి . అందరూ బాగానే వున్నా, ఇటువంటి ప్రవర్తనకు కారణం ఏమిటి అనే విషయం గమనించవలసి ఉంది . ముఖ్యమంత్రిగారి దగ్గర వున్న అనేక సంస్థల ద్వారా వారు, రాబోయే ఎన్నికలలో టిడిపి పరిస్థితి ఏమిటనేది వారు చక్కగా సర్వే చేయించారు . ఆ రిపోర్టు వచ్చిన తరువాత మీ ప్రవర్తనలో ఇటువంటి మార్పులు వచ్చాయి . మీరు ఏమన్నా చేయండి, దోచుకోండి, టెండర్లు తీసుకోండి, మర్డర్లు చేయండి . కానీ, ఏ విధంగా నయినాసరే గెలిచిరండి అనే విధంగా చెప్పడమే ఈ రోజు ఈ డీగ్రేటెడ్ పాలిటిక్స్‌కు కారణం అని చెబుతున్నాను . ఈ స్కాములు చూస్తుంటే మాకు అనుమానాలు వస్తున్నాయి . మాకు తెలిసి ఈ రోజు భారత ప్రభుత్వం ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ అనేది సిబి ఐ వాళ్లు రాష్ట్రప్రభుత్వానికి రాశారు . అందులో అవినీతి పరమైన శాసనసభ్యులు గానీ, పార్లమెంటు సభ్యులు గానీ ఎవరైనా ఇంకా ప్రజా ప్రతినిధులు ఉంటే వారిపై చర్య తీసుకోడానికి సూచనలు చేయడం, చర్యలు తీసుకోవాలని అప్పటి చీఫ్ సెక్రటరీ శ్రీ ఆనందరావుగారికి రాస్తే , వారు ఆ విషయం ముఖ్యమంత్రిగారికి రాస్తే , శాసనసభ్యులు, మంత్రులు అవినీతికి పాల్పడితే, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ లో కొన్ని మార్పులు తేవాలనే ఫైల్ సిఎం గారి ఆఫీసుకు వెళితే, ఆ ఫైలు అక్కడే నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉందంటే, ఇటువంటి యాక్టివిటీని ఎంకరేజ్ చేయడం కాదా అనే ప్రశ్న ఈ రోజు వస్తుంది .

ఒకవైపు ఇటువంటి స్కాములు జరుగుతుంటే జుడీషియరీని ఏ విధంగా ప్రెషరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు, సిబిసి ఐడి ని ఒక పార్టీ ఆర్గాన్‌గా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు . దీనికి ఉదాహరణ ఒక చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీ వీరి కథ వింటూ వుంటే చాలా బాధాకరం . ఏసెంట్ టెక్నాలజీ అనే కంపెనీ చాలా చిన్న కంపెనీ, స్పెక్ట్స్ అండ్ ఒపిటెప్రైజెస్ అని విద్యార్థులు ఉపయోగించుకునే సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన ఈ కంపెనీకి నార్త్ ఇండియాలో కూడా బర్గండి కంపెనీ ద్వారా డీలర్స్‌ను అపాయింట్ చేశారు . మాగ్నం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంబంధించింది ఈ బర్గండీ కంపెనీ . ఇది దేశంలో పెద్ద పెద్ద హోటల్స్‌కు సంబంధించిన కంపెనీ . అయితే ఆ చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ట్రేడ్ క్లోజ్ చేయడం జరిగింది . దానిపై వారు కోర్టుకు వెళ్లి డైరెక్షన్ తెచ్చి చిక్కడపల్లి పోలీసుస్టేషన్ సిసిఎస్ ద్వారా వెంటనే యాక్షన్ తీసుకోమని చెబితే ముఖ్యమంత్రిగారి ఆఫీసు నుండి ఆర్డరు ద్వారా దానిని సిబిసి ఐడికి ట్రాన్స్‌ఫర్ చేసి ఈ రోజు వరకూ నడుస్తున్న పరిస్థితి చూస్తే మన రాష్ట్రానికి సంబంధం ఉన్న చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏవిధంగా వేధిస్తున్నారు, మల్టీ నేషనల్ కంపెనీలతో చేతులు కలిపి సాధారణ చిన్న పరిశ్రమలను మూతవేసే ప్రయత్నం చేస్తున్నారనే మాట మీద్వారా మనవిచేస్తున్నాను . ఈ రోజు పరిస్థితి ఏమిటంటే సాఫ్ట్‌వేర్ కంపెనీ మూడు నోటీసులు ఇచ్చిన తరువాత హైకోర్టుకు ఫైల్ చేసి ముఖ్యమంత్రిగారిని పార్టీ చేశారు . చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీ ముఖ్యమంత్రిగారికి రిట్‌లో పార్టీ చేస్తే ఈ సభద్వారా అడుగుతున్నాను ....... సిబిసి ఐడి ..........అనే మాట మీతో మనవిచేస్తున్నాను . ఈ రోజు

కుంభకోణాల యాక్టివిటీస్ చూస్తున్నాము . I am not saying that the Government is directly involved in this. But let them place the facts before the House. I also request the Hon'ble Speaker to see that justice is given to this company. Madam Speaker, .........స్కామ్స్ ......... చెబితే మీరు రిపిటీషన్ అంటారు గానీ గత ఏడున్నర సంవత్సరాలుగా .... scams which are of magnitude, involving hundreds and thousands of crores. ... ఏ విధంగా జరుగుతున్నాయి . కౌంటర్ ఫేక్ కరెన్సీ నుండి ఏలేరు, సోమశిల వరకు, ముఖ్యమంత్రిగారి ఆఫీసులో సామాన్యప్రజలకు పనికి వచ్చే సిఎం రిలీఫ్ ఫండ్ పై కూడా అవినీతి కొనసాగుతున్నదంటే, టైమర్ల స్కాం, బ్యాంకుల స్కాం బ్యాంకులలో చిన్న కుటుంబాల వారు రిటైరైన వారు, వారి పిల్లల భవిష్యత్తుకు డబ్బు దాచిపెడితే దానిని స్వాహా చేసుకునే పరిస్థితి, స్కాలర్‌షిప్స్ స్కాం, 1, 2 కాదు స్కాంల మీద స్కాంలు నడుస్తుంటే ... not a single scam has seen the light of the day. రాష్ట్రప్రజలు రేపు తమకు న్యాయం జరుగుతుందని ఏ విధంగా నమ్ముతారు ? ఇన్ని వందల వేల కోట్ల స్కాంలు చూస్తుంటే , మరో వైపు ముఖ్యమంత్రిగారు ఇటలీ నుండి ప్రకటించారు . ఇటలీలో వారు కూడా తమను దేశప్రధాని కావాలని మూడుసార్లు కోరారు గానీ అయినా నేను వదిలివేశాను అని చెప్పారు . చాలా సంతోషం . కానీ ప్రధానమంత్రి పదవి కావాలని వదిలివేశాను అంటే రాష్ట్రం కోసం త్యాగం చేశారని అనుకున్నాము . ఇప్పుడు మాత్రం హైదరాబాద్‌లో ఉన్నమజా ఢిల్లీలో లేదని బయటపడుతున్నది . హైదరాబాద్‌లో ఉంటే ప్రైం మినిస్టరుగారి కంటే ఎక్కువ కాబట్టి ఇక్కడే వుండాలని కోరుకుంటారు . ఇటువంటి పరిస్థితిలో ఎప్పుడయినా ఈ విషయం బయటపడుతుంది . The State has reached a stage ......... కాబట్టి మోరల్, ఎథికల్ గ్రౌండ్స్ పైన కాంగ్రెస్‌పార్టీ demands that the Chief Minister should resign on moral grounds. We demand that. We want the Chief Minister to resign on moral grounds and set high standards in public life. ఈ స్కామ్ బయటకు రావాలంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయించితే ఈ విషయం బయటకు వస్తుందని మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు దాటిపోతే మా పరిస్థితి ఏమిటి అని భయపడవలసిన అవసరం లేదు . Mrs. Bhuvaneswari Garu is a dynamic lady. She is running the Heritage Company very well. Let us make her the Chief Minister. If Lallu can do it in Bihar, why can't we do it here. These are the logical conclusions that we have arrived at. Madam Speaker, these are the demands that the Cogress Party is making.

శ్రీ పి రామసుబ్బా రెడ్డి : అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు మాట్లాడుతూ గతంలో నేను మాట్లాడినప్పుడు ఇంజనీరింగ్ స్టూడెంట్‌గా వుండగా ఇది జరిగింది అన్నారు . లేదు అధ్యక్షా . ఇంజనీరింగ్ పూర్తిచేసుకుని గ్రామంలో వున్నప్పుడు నా మీద ఆ వాతావరణం కూడా దారుణంగా వున్న పరిస్థితిలో రాజకీయాలలో యాక్టివ్ పార్ట్‌లో ఉన్నపుడు కొట్టారు అన్నారు . కోర్టు మీద నాకు గౌరవం ఉంది . ఈ రోజు మా పినతండ్రి శివా రెడ్డి గారి హత్య తరువాత, అదే సమయంలో మా తమ్ముడు సోమ శేఖర రెడ్డిగారిని పోగొట్టుకున్న తరువాత ఎక్కడా ప్రతీకారానికి పోకుండా ప్రజాస్వామ్య యుతంగా నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నాను . తప్పు జరిగితే ఖండించాలి . అన్యాయం జరిగితే ఏ పరిధిలో జరిగిందో గమనించి ప్రవర్తించాలి . ఆ విధంగా చూసినపుడే నేర రాజకీయాలకు దూరంగా ఉండే పరిస్థితి ఉంటుంది .

మ.1.30

ఏది ఏమైనప్పటికీ, ఈ రోజున నన్ను నా నియోజకవర్గ ప్రజలు ఎన్నుకున్నారు. ఎన్ని ఇబ్బందికర పరిస్థితును అక్కడ కల్పించినప్పటికీ, ఎంతటి వ్యతిరేక వాతావరణాన్ని సృష్టించినప్పటికీ, నన్నే నా ప్రజలు ఎన్నుకుంటూ ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆ నియోజకవర్గ ప్రజలు నాకు అవకాశం ఇచ్చారు. నేను ఆ బాధ్యతను సక్రమంగా నిర్వరిస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నాను. ఆ జిల్లా ప్రజలకు అందరికీ తెలుసు నేర రాజకీయ చరిత్ర ఎవరికి ఉందో. మీకు ఉందా, మాకు ఉందా అనే విషయం ప్రజలకు బాగా తెలుసు. కాబట్టి వాస్తవాలు మాట్లాడవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ రోజున ఏ మాత్రం సంబంధం లేని విషయాలు గురించి చెపుతున్నారు. పేపర్లో కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా ఇస్తున్న స్టేట్‌మెంట్లు చూసి

చాల బాధ కల్గుతున్నది. వాస్తవాలు తెలుసుకోకుండా, పదే పదే ఆరోపణలు చేయడం మంచిది కాదని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ : ఈ రోజు ఈ ఇష్యూ మీద డిస్కషన్ కంటిన్యూ చేద్దామా? ఇప్పటికే ఒకటిన్నర అయింది.

డా.వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి : రేపు కంటిన్యూ చేయండి.

శ్రీ కె. హరిబాబు : మీ ఇష్టం మేడమ్. రేపైనా పరవాలేదు.

MADAM SPEAKER: Let us continue this discussion tomorrow after the question hour.

The House is adjourned to meet at 8.30 a.m., tomorrow the 24th September, 2003.

(Then the House adjourned at 1.32. p.m., to meet again at 8.30 a.m., Wednesday, the 24th September, 2003.)